తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నారగాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
2 జనవరి 2025
సంపుటి : 02
సంచిక : 198
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna





# సీఎం రేవంత్ ఫారెన్ టూర్

13న ఉన్నతస్థాయి బృందంతో వెళ్లనున్న సిఎం

- 14 ,15 తేదీల్లో ఆస్ట్రేలియాకు...
- 16 ,17 తేదీల్లో సింగపూర్ టూర్ కు..
- అటు నుంచి అటే దావోస్ సదస్సు పర్యటనకు
- క్రీడా విశ్వవిద్యాలయ ఏర్పాటుపై పరిశీలన

హైదరాబాద్,తరంగాలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 13వ తేదీన ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనున్నారు. రాష్ట్రంలో క్రీడావిశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే ఆస్ట్రేలియాలోని క్వీన్‌ల్యాండ్ -మిగతా 3 లో



## న్యూ ఇయర్ వేడుకల్లో భారీగా ఆన్‌లైన్ బిజినెస్

- భారీగా ఆర్డర్ చేసిన కండోమ్స్..లో దుస్తులు
- ఫుడ్‌కు యధావిధిగానే పెరగిన డిమాండ్

న్యూఢిల్లీ,తరంగాలు

భారత్ సహా ప్రపంచ దేశాలన్నీ 2025 సంవత్సరానికి ఆహ్వానం పలికాయి. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా భారత్‌లో ఏ వస్తువుల ఎక్కువగా ఆర్డర్ చేశారో తెలుసుకోవాలని చాలా మందికి ఆసక్తి ఉంటుంది. కొందరు ఫుడ్ ఆర్డరిస్తే, కొందరు డ్రింక్స్ పెడుతుంటారు. డిసెంబర్ 31న భారతీయులు ఎక్కువగా ఆర్డర్ చేసిన ఐటమ్స్ వివరాలను ప్రముఖ ఈ కామర్స్ దిగ్గజాలు బ్లింకిట్, స్విగ్గీ, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ షేర్ చేశాయి.

-మిగతా 3 లో




## కూటమి ప్రభుత్వంతో భవిష్యత్‌పై భరోసా

- తప్పుచేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం
- 2024 చరిత్ర తిరగరాసిన సంవత్సరం
- అమరావతితో సినిమా రంగానికి మంచిరోజులు
- మిడియా ఇష్టాగోష్టిలో సీఎం చంద్రబాబు

అమరావతి,తరంగాలు

ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై మంచి అభిప్రాయం ఉంది. ప్రజల ఆలోచనలు, అవసరాల మేరకు పాలనా విధానాలను మార్చుకుంటున్నాం. అధికారులు కూడా ప్రజల ఆకాంక్షల మేరకు పనితీరు మార్చుకోవాలని సిఎం చంద్రబాబు అన్నారు. 2024.. చరిత్ర తిరగరాసిన సంవత్సరమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గత ఐదేళ్లు ప్రజలు -మిగతా 3 లో



## నేటి నుంచి టీజీ టెట్-2024 పరీక్ష

### ఈ నెల 2వ తేదీ నుంచి 20 వరకు నిర్వహణ

హైదరాబాద్,

టీజీ టెట్ 2024 అర్హత పరీక్షలను ఈ నెల 2వ తేదీ నుంచి 20 వరకు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించనున్నారు. టెట్ పరీక్షలకు 2.75 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. టెట్ హాల్ టికెట్లు 2024. అనే వెబ్‌సైట్‌లో అందుబాటులో -మిగతా 3 లో



## మహారాష్ట్రలో మావోలకు ఎదురుదెబ్బ

### సీఎం ఫడ్నవీస్ ఎదుట 11మంది మావోల లొంగుబాటు

ముంబయి,

మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట 11 మంది మావోయిస్టులు లొంగిపోయారు. బుధవారం గడ్చిరోలి జిల్లాలో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సమీక్షంలో ఈ మావోయిస్టులు లొంగిపోయారు. అయితే లొంగిపోయిన వారిలో.. తార్కా సిడం సైతం ఉన్నారు. గడ్చిరోలిలో గతంలో

-మిగతా 3 లో

## ఫార్ములా ఈ కేసు లొట్టపీసు కేసు



- ఏదో రకంగా జైలుకు పంపాలని చూస్తున్నారు
- ఇందులో అవినీతే లేనప్పుడు.. కేసు ఎక్కడది
- కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేయటానికి బీఆర్ఎస్ కార్యకర్తలు పని
- మీడియా సమావేశంలో కేటీఆర్ వ్యాఖ్యలు
- పార్టీ నేతలు, అభిమానుల న్యూ ఇయర్ శుభాకాంక్షలు

హైదరాబాద్,తరంగాలు

కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేయటానికి బీఆర్ఎస్ కార్యకర్తలు పని చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కొత్త సంవత్సరంలో బీఆర్ఎస్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పార్టీ కార్యాలయంలో పార్టీ అభిమానులు కెటిఆర్‌ను కలిసి అభినందనలు -మిగతా 3 లో



## వైజాగ్ సెంట్రల్ జైల్లో కలకలం

- సెల్‌ఫోన్లను పాతిపెట్టిన ఖైదీలు

విశాఖపట్నం,

వైజాగ్ సెంట్రల్ జైల్లో మొబైల్ ఫోన్లు దొరకడం ఏపీ వ్యాప్తంగా కలకలం రేపుతోంది. రెగ్యులర్ తనిఖీల్లో భాగంగా పెన్నా బ్యారక్ సమీపంలో పోలీసులకు నాలుగు అడుగుల లోతులో పాతిపెట్టిన ఓ ప్యాకెట్ కనిపించింది. పెన్నా బ్యారక్ సమీపంలోని పూల కుండీల వద్ద

-మిగతా 3 లో

## భగీరథమ్మ చెరువులో కూల్చివేతలు సక్రమమే



- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ

హైదరాబాద్,తరంగాలు

ఖాజాగూడ భగీరథమ్మ చెరువు ఎఫ్‌టీఎల్‌లో కూల్చివేతలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమర్థించారు. నిబంధనలు పాటిస్తూనే ఆక్రమణలు కూల్చివేశామని ప్రకటించారు. 'నీటి వనరుల్లోని నిర్మాణాలను నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేయవచ్చు. ఇటీవల జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ ఇదే అంశంపై తీర్పు ఇచ్చింది. చట్టాలను పాటిస్తూ, కోర్టులను గౌరవిస్తూనే ఆక్రమణలు తొలగిస్తున్నాం. మానవతా దృక్పథంతో -మిగతా 3 లో

# అణుస్థావరాల జాబితా పరస్పర మార్పు

**ఒప్పందాన్ని మరో ఏడాది పొడించిన భారత్, పాక్**



**న్యూఢిల్లీ,తరంగాలు**
భారత్, పాకిస్థాన్ తమ దేశాల్లోని అణు స్థావరాల జాబితాను పరస్పరం మార్పిడి చేసుకున్నాయి. మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయాన్ని ఈ ఏడాది కూడా పాటించాయి. ఈ విషయాన్ని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఒకరి దేశంలోని అణు కేంద్రాలపై మరో దేశం దాడి చేయకూడదనే ద్వైపాక్షిక ఒప్పందంలో భాగంగా ఈ జాబితాను అందజేసుకున్నాయి. ఇరుదేశాలు ఏకకాలంలో ఈ ప్రక్రియ పూర్తి చేసినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. 'దౌత్యమార్గాల ద్వారా భారత్, పాకిస్థాన్ తమ అణు స్థావరాల జాబితాను పంచుకున్నాయి. ఏకకాలంలో ఈ ప్రక్రియ పూర్తయ్యింది. కశ్మీర్ సమస్యతో పాటు సీమాంతర ఉగ్రవాదంపై కూడా రెండు దేశాల మధ్య జాబితా మార్పిడి జరిగింది. ఈ జాబితాను ఇలా ఇచ్చిపుచ్చుకోవడం ఇది వరుసగా 34వ సారి' ఓ ప్రకటనలో పేర్కొంది. కాగా.. అణు స్థావరాలపై దాడులకు వ్యతిరేకంగా కుదిరిన ఒప్పందం ప్రకారం ఇరు దేశాలు ఈ వివరాలను పరస్పరం అందజేసుకుంటున్నాయి. 1988 డిసెంబర్ 31న ఈ ఒప్పందంపై భారత్, పాక్ సంతకం చేశాయి. ఆర్టికల్-2 నిబంధన ప్రకారం ప్రతి సంవత్సరం అణు స్థావరాల సమాచారం అందజేసుకోవాలి. దీని ప్రకారం 1992 జనవరి 1 నుంచి ప్రతి సంవత్సరం అదే రోజు అణు సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకుంటున్నాయి

# బోరుబావి నుంచి బాలిక వెలికితీత

**పదిరోజుల తరవాత ఎట్టకేలకు ఆపరేషన్ సక్సెస్**



**జయపుర,తరంగాలు**
రాజస్థాన్‌లోని కోట్‌పుత్లీ జిల్లాలో ప్రమాదవశాత్తూ బోరుబావిలో పడిన బాలికను అధికారులు.. 10రోజుల తర్వాత ఎట్టకేలకు చిన్నారిని వెలికితీశారు. అనంతరం ఆసుపత్రికి తరలించారు. అయితే, చిన్నారి ప్రస్తుత పరిస్థితిపై అధికారులు ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు. కోట్‌పుత్లీ జిల్లాలోని కిరాట్‌పుర గ్రామానికి చెందిన మూడేళ్ల చేతన డిసెంబరు 23న తన తండ్రితో కలిసి పొలానికి వెళ్లింది. అక్కడ ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తూ బోరుబావిలో పడిపోయింది. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే అధికారులను ఆశ్రయించారు. దీంతో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది రంగంలోకి దిగి భారీ ఆపరేషన్ చేపట్టారు. తొలుత హుకప్‌టెక్నిక్‌తో చిన్నారిని బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నించారు. సఫలం కాకపోవడంతో బోరుబావికి సమాంతరంగా సొరంగాన్ని తవ్వారు. ర్యాట్‌హోల్ మైనర్స్‌ను రంగంలో దించారు. పాలింగ్ మిషన్‌తో బోర్‌వెల్‌కు సమాంతరంగా 170 అడుగుల సొరంగాన్ని తవ్వారు. ఆమెను చేరుకునే మార్గంలో పెద్ద బండరాయి అడ్డుగా ఉండటంతో ఆపరేషన్‌కు ఆటంకం ఏర్పడింది. ఇదే సమయంలో పైప్‌ల ద్వారా లోపలికి ఆక్సిజన్ పంపించడంతోపాటు.. కెమెరాల్లో బాలిక కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలించారు. చివరకు 10రోజుల తర్వాత చిన్నారని బయటకు తీసుకువచ్చారు..

# మద్యం మత్తులో కరెంట్ స్తంభం ఎక్కిన యువకుడు

**హాయిగా తీగల మీద నిద్ర.. ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆపేసిన స్థానికులు**



**అమరావతి,** పీకలదాకా తాగిన తర్వాత మందుబాబులు వేసే చిందులు అన్నీ ఇన్నీ కావు.. వాళ్లు చేసే చేష్టలు నభూతో న భవిష్యత్తు అనిపించేలా ఉంటాయి. న్యూఇయర్ వేళ ఓ మందుబాబు చేసిన పని కూడా ఇప్పుడు అలాగే ఉంది. డిసెంబర్ 31కి దావత్ అని ఫుల్లుగా తాగిన ఓ మందుబాబు ఏకంగా పోల్ ఎక్కి కరెంటు తీగలపైనే పడుకున్నాడు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ మండలం ఎం.సింగపురంలో మంగళవారం నాడు ఓ మందుబాబు హల్‌చల్ చేశాడు. డిసెంబర్ 31 అని పొద్దున్నే తాగేశాడు. అయినా చాలకపోవడంతో మందుకు డబ్బు కావాలని ఇంటికెళ్లి వాళ్ల అమ్మను అడిగాడు. కానీ ఆమె డబ్బులు ఇవ్వకపోవడంతో కోపంలో బయటకు వెళ్లిన అతను.. దగ్గరలో ఉన్న కరెంటు పోల్ ఎక్కేశాడు. మద్యం మత్తులో అతను విద్యుత్ స్తంభం ఎక్కడం చూసిన పలువురు అతని దగ్గరకు పరిగెత్తారు. కానీ వాళ్ల మాటలేమీ పట్టించుకోకుండా అతను పైకి ఎక్కేశాడు. దీంతో కరెంటు తీగలు ముట్టుకుంటాడేమో అన్న భయంతో స్థానికులు ట్రాన్స్‌ఫార్మర్ ఆపేశాడు.

# రాచకొండ పరిధిలో భారీగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

**-దాదాపు 619 కేసులు నమోదు**




**హైదరాబాద్,తరంగాలు**
దేశ వ్యాప్తంగా న్యూఇయర్ సంబరాలు అంబరాన్ని అంటాయి. న్యూఇయర్ సందర్భంగా యువత ఎంతో ఉత్సాహంగా సెలబ్రేట్ చేసుకున్నారు. కొత్త సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. న్యూఇయర్ వేడుకల్లో నో ఆల్కహాల్ అంటూ పోలీసులు చెప్పినప్పటికీ పట్టించుకోలేదు. ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తాగి వాహనాలు నడిపిన వారి పనిపట్టారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి మందు సేవించిన వారిని పట్టుకున్నారు. వారిపై కేసులు కూడా నమోదు చేశారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో భారీగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు అయ్యాయి. పెద్ద సంఖ్యలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు పోలీసులు. బుధవారం ఉదయం వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. మందు సేవించి వాహనం నడిపిన అనేక మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. తనిఖీల్లో మద్యం సేవించిన అనేక మంది పోలీసులకు చిక్కారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో దాదాపు 619 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు అయ్యాయి. మల్కాజ్‌గిరి డివిజన్‌లో 230 కేసులు నమోదు కాగా భువనగిరి డివిజన్లో 84 కేసులు నమోదయ్యాయి. అలాగే ఎల్బీనగర్లో 232 కేసులు నమోదు అవగా.. మహేశ్వరంలో 47 కేసులు నమోదయ్యాయి. మరోవైపు పంజాగుట్టలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టిన పోలీసులు పెద్ద షాకే తగిలింది. వెంగల్‌రావు పార్క్ వద్ద మద్యం సేవించి వెళుతుండగా ఓ వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. సదరు వ్యక్తికి బ్రీత్ ఎన్‌లైజర్ టెస్ట్ నిర్వహించగా.. అందులో వచ్చిన సంఖ్య చూసి పోలీసులు అవాక్కయ్యారు. బ్రీత్ ఎనలైజర్ టెస్ట్‌లో 550 రీడింగ్ నమోదు అయ్యింది. 550 ఆల్కహాల్ రీడింగ్ రావడంతో ఆశ్చపోవడం పోలీసుల వంతైంది. వెంటనే ఆ వ్యక్తిపై కాప్స్ కేసు నమోదు చేశారు. అయితే డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికి 550 పాయింట్స్ వచ్చిన ఆ వ్యక్తి మాత్రం.. తాను రేవంత్ అన్న తాలూకా అంటూ పోలీసుల ఎదుట బుకాయింపుకు దిగాడు.

# రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త

**-ఫసల్ భీమా యోజన పథకం పొడిగింపు**
**-కేటాయింపులను రూ.69,515 కోట్లకు పెంపు**
**-డీఏపీ ఎరువుల బస్తాను రూ.1,350 లకే అందచేత**
**-రూ.3,850 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని పొడిగింపు**
**-కేంద్ర కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్**



**న్యూఢిల్లీ,తరంగాలు**
దేశవ్యాప్తంగా రైతుల కోసం చేపట్టిన.. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని పొడిగించాలని కేంద్ర కేబినెట్ తీర్మానం చేసింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ బుధవారం న్యూఢిల్లీలో సమావేశమైంది. ఈ భేటీలో కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆవన్నీ రైతుల సంక్షేమం కోసమే కేంద్ర కేబినెట్ ఈ నిర్ణయాలు తీసుకుంది. కేంద్ర క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పంటల బీమా పథకమైన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను మరింతగా మెరుగుపరచాలని నిర్ణయించారు. ఈ పథకం రైతుల జీవితాల్లో గణనీయమైన మార్పు తెచ్చిందన్న కేంద్రం.. కేటాయింపులను రూ.69,515 కోట్లకు పెంచుతూ ఆమోదం తెలిపింది. దీంతో రైతుల పంటలకు మరింత రక్షణ లభించడంతో పాటు నష్టాల పట్ల ఆందోళన తగ్గనుంది. అలాగే, 50 కిలోల డీఏపీ ఎరువుల బస్తాను రూ.1,350 చొప్పున రైతులకు అందజేసేందుకు రూ.3,850 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని పొడిగిస్తున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో నిర్వహించిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నారు. 2025లో తొలి క్యాబినెట్ భేటీని ప్రధాని నరేంద్ర మోదీ రైతులకు అంకితం చేశారన్న అశ్వినీ వైష్ణవ్.. రైతుల సంక్షేమం గురించి ఈ భేటీలో చర్చ జరిగిందన్నారు. రెండు పంటల బీమా పథకాలను కేంద్రం 2025-26 వరకు పొడిగించినట్లు తెలిపారు. వీటిని 15వ ఆర్థిక సంఘం కాలానికనుగుణంగా పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ పథకాలకు 2020-21 నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు రూ.66,550 కోట్లు కేటాయించగా.. దాన్ని 2021-22 నుంచి 2025-26 ఆర్థిక సంవత్సరాలకు గాను రూ.69,515.71 కోట్లకు పెంచారు. ఈ పంటల బీమా పథకాల అమలులో సాంకేతికతను వినియోగించేందుకు రూ.824.77 కోట్ల కార్పస్‌తో ప్రత్యేక నిధి ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. ఈ టెక్నాలజీ వినియోగంతో పంట నష్టం అంచనాలను త్వరగా తెలుసుకోవడంతో పాటు క్లెయిమ్ సెటిల్‌మెంట్, వివాదాలను తగ్గించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. క్యాబినెట్ నిర్ణయాలపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. 'రైతుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉన్న ప్రభుత్వం మాది. దేశానికి అన్నం పెట్టేందుకు శ్రమించే మన రైతులు గర్వకారణం. 2025 మొదటి క్యాబినెట్ భేటీని రైతుల శ్రేయస్సు కోసం అంకితం చేశాం. వారి విషయంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నందుకు ఆనందంగా ఉంది' అని పేర్కొన్నారు. కొత్త సంవత్సరం ప్రారంభమైన తొలి రోజు భేటీ అయిన.. ఈ తొలి కేబినెట్‌ను రైతులకు అంకితం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిందని చెప్పారు. ఇక ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద దేశవ్యాప్తంగా నాలుగు కోట్ల మంది రైతులు లబ్ధి పొందుతున్నారని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. డీఏపీ ఎరువులపై అదనపు భారాన్ని భరించాలని కేంద్రం నిర్ణయించిందని సోదాహరణగా ఆయన వివరించారు.

# చరిత్రలో కేసీఆర్ నిలిచిపోతారు

**-ఎవరి వల్ల కానిది కేవలం కేసీఆర్ వల్లే సాధ్యమైంది**
**-మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రం బాగు : మాజీ మంత్రి కేటీఆర్**



**హైదరాబాద్,తరంగాలు**
చరిత్రలో కేసీఆర్ ఎప్పటికీ నిలిచిపోతారని, ఎవరి వల్ల కానిది కేసీఆర్ వల్లే సాధ్యం అయిందని అది అందరికీ తెలుసునని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ రథసారథి కేసీఆర్.. చావునోట్లో తలపెట్టి తెలంగాణ సాధించిన నాయకుడు అని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఆంగ్ల నూతన సంవత్సరం మొదటి రోజున తెలంగాణ భవన్‌కు విచ్చేసి బీఆర్ఎస్ నాయకత్వం మొత్తం ఇక్కడ కొలువుదీరి బీఆర్ఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించుకోవడం సంతోషంగా ఉంది. మనందరం మనస్ఫూర్తిగా కాంక్షిస్తున్నది ఒక్కటే.. చావునోట్లో తలపెట్టి తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్ తిరిగి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలనే ఒకే ఒక్క కోరితో గట్టిగా పని చేస్తున్నాం. కేసీఆర్ నాయకత్వంలో మన పార్టీ మరిన్ని విజయాలు నమోదు చేయాలని, ప్రజల ఆశీస్సులు పూర్తిస్థాయిలో తిరిగి పొందాలని, మనకు ఎదురయ్యే అడ్డంకులు ఎదుర్కొనే శక్తి ఆ భగవంతుడు మీకు ప్రసాదించాలని, మీ కుటుంబాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. కులమతాలకు అతీతంగా, ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ దేశం, రాష్ట్రం ఎల్లవేళలా ప్రశాతంగా ఉండాలని మనస్ఫూర్తిగా కాంక్షిస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్‌కు గులాబీ శ్రేణులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ చేత కేటీఆర్ కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలిలో ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎంపీ సురేశ్ రెడ్డి, మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, మల్లారెడ్డి, మహమూద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్ రావుతోపాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ ఫారెన్ టూర్

(మొదటి తరువాయి)

విశ్వవిద్యాలయాన్ని ఆయన పరిశీలించనున్నారు. సిఎంతో పాటు ప్రభుత్వ సలహాదారుడు జితేందర్ రెడ్డి, సిఎస్ శాంతికుమారి, ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ జయేశ్ రంజన్, స్పోర్ట్ ఎండి సోనీ బాల, స్పోర్ట్ చైర్మన్ శివసేనా రెడ్డి వెళ్లనున్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఈనెల 13వ తేదీ రాత్రి ఆస్ట్రేలియా బయలుదేరి వెళతారు. 14, 15, 16, 17 నాలుగు రోజుల పాటు సిఎం బృందం పర్యటించనుంది. అక్కడ క్వీన్‌ల్యాండ్ విశ్వవిద్యాలయాన్ని ఈ బృందం పరిశీలించనుంది. తిరిగి ఈనెల 18వ తేదీన సింగపూర్‌కు ముఖ్యమంత్రి బృందం అక్కడ షాపింగ్ మాల్‌ను, క్రీడా ప్రాంగణాల నిర్మాణాలను పరిశీలించనుంది. అదే విధంగా సింగపూర్‌లో జరుగనున్న పారిశ్రామికవేత్తల సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొంటారు. అనంతరం 19వ తేదీన సింగపూర్ నుంచి స్విట్జర్లాండ్‌లోని దావోస్ వెళ్లి అక్కడ 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు పర్యటించనుంది. దావోస్‌లో 20 నుంచి 24వ తేదీ వరకు 5 రోజుల పాటు 'ప్రపంచ ఆర్థిక వేదిక' 55వ వార్షిక సదస్సు జరగుతుంది. సిఎంతో పాటు ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, ఇతర ఉన్నతాధికారులు మూడు రోజులు ఈ సదస్సులో పాల్గొననున్నారు. 2024లో దావోస్ పర్యటన సందర్భంగా సుమారు రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం వేర్వేరు కంపెనీలతో ఒప్పందం చేసుకుంది. ప్రస్తుత పర్యటనలోనూ మరిన్ని పెట్టుబడుల ను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందం కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసింది. ఈ సదస్సులో 50కి పైగా దేశాల నుంచి ప్రభుత్వ, పారిశ్రామిక ప్రతినిధులు పాల్గొంటారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశాలున్న రంగాలను చాటిచెప్పడం ద్వారా విదేశీ పెట్టుబడులు ఆకర్షించేందుకు దావోస్ సమావేశాల్లో 'తెలంగాణ పెవిలియన్' పేరుతో ప్రత్యేక పెట్టుబడుల సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు.

# ఫార్ములా ఈ కేసు లొట్టపీసు కేసు

(మొదటి తరువాయి)

తెలిపారు. ఫార్ములా ఈ రేసు కేసుపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో కేటీఆర్ మాట్లాడుతూ.. ఫార్ములా ఈరేస్ కేసులో తెలంగాణ హైకోర్టులో ఏ తీర్పు వస్తుందో చూద్దామన్నారు. ఇందులో అవినీతే లేనప్పుడు.. కేసు ఎక్కడది అని ప్రశ్నించారు. ఏసీబీ ఎఫ్‌ఐఆర్ తప్పు అని వ్యాఖ్యలు చేశారు. ఈకేసులో ఈడీ ఎదుట ఈనెల 7న హాజరుపై తన లాయర్లు నిర్ణయిస్తారని తెలిపారు. ఏసీబీ కేసులో అస్సలు పస లేదని..తనకు న్యాయస్థానాల పై నమ్మకం ఉందన్నారు. ఫార్ములా ఈ కేసు లొట్టపీసు కేసు అంటూ వ్యాఖ్యలు చేశారు. 'పాపం.. నన్ను ఏదో రకంగా జైలుకు పంపాలని ప్రభుత్వం చూస్తోంది. నాపై ఇది ఆరో ప్రయత్నం.. రేవంత్‌కు ఏమీ దొరకటం లేదు' అంటూ సెటైర్ విసిరారు. రూ. 600 కోట్ల సంగతి అటుంచితే.. ఒక్క పైసా కూడా అవినీతి లేదన్నారు.జడ్జి అడిగే ప్రశ్నలకు ఏజీ దగ్గర సమాధానం లేదన్నారు. రేసు కావాలని తాను నిర్ణయం తీసుకున్నాని.. వద్దనేది రేవంత్ నిర్ణయమన్నారు. ఇద్దరి నిర్ణయాలపై క్యాబినెట్‌లో చర్చ జరగలేదన్నారు. ' నాపై కేసు పెడితే.. రేవంత్‌పై కూడా కేసు పెట్టాలి. రేవంత్ రెడ్డి.. ఒక ముఖ్యమంత్రినా?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్‌కు ఎదురయ్యే చిన్న, చిన్న అడ్డంకులను అధిగమించి లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం, దేశ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కేటీఆర్ అన్నారు. బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవం ఏప్రిల్ 27న భారీ బహిరంగ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏడాది మెదటి హాఫ్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందన్నారు. తర్వాత గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి కమిటీలు పూర్తి చేస్తామన్నారు. పార్టీ అధ్యక్షుడి ఎన్నికకు.. వచ్చే అక్టోబర్ వరకు సమయముందని తెలిపారు. పార్టీ నేతలకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ సత్తా చూపిస్తామని స్పష్టం చేశారు. రైతుబరోసాతో రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తిరుగుబాటు రాబోతోందన్నారు. రైతుభరోసా కొందరకికే ఇచ్చే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. రైతులకు సెల్ఫ్ డిక్లరేషన్ ఎందుకు అని ప్రశ్నించారు. బ్యాంకులను ముంచేటోళ్ళకే సెల్ఫ్ డిక్లరేషన్ లేదన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజిస్ట్రేషన్లు ఇవ్వాలని రేవంత్‌కు లేదని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వమే కోర్టులో కేసులు వేయిస్తోందన్నారు. ఉద్యోగస్తులు, పాన్ కార్డ్ ఉన్నవాళ్ళకు రైతుభరోసా ఎగ్గొట్టే ప్రయత్నం జరుగుతోందని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఌాగా.. ఫార్ములా ఈరేస్ కేసుకు సంబంధించి కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసిన విషయం తెలిసిందే. ఆ తీర్పు వెలువడే వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దని హైకోర్టు స్పష్టం చేసింది. ఫార్ములా ఈ రేసు కేసుకు సంబంధించి ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్.. హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. నిన్న (డిసెంబర్ 31) విచారణ జరిపిన హైకోర్టు.. తీర్పును రిజర్వ్ చేసింది. మరోవైపు ఈకేసు సంబంధించి హెచ్‌ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్‌ఎన్ రెడ్డి రేపు (జనవరి 2) ఈడీ ముందుకు విచారణకు హాజరుకానున్నారు. అలాగే జనవరి 3 ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ హాజరవుతారు. వీరిద్దరి విచారణ మీద ఈనెల 7 కేటీఆర్ ఈడీ విచారణకు హాజరుకావాలా వద్దే అనేదానిపై నిర్ణయానికి వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# భగీరథమ్మ చెరువులో కూల్చివేతలు

(మొదటి తరువాయి)

24 గంటల్లో ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చాం' అని రంగనాథ్ వివరించారు. హైదరాబాద్ ఖాజాగూడలోని బ్రహ్మానికుంట ప్రాంతంలో ఆక్రమణల తొలగింపులో హైడ్రా వ్యవహరించిన తీరుపై హైకోర్టు మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేసింది. నోటీసులు జారీ చేసి 24 గంటలు గడవకముందే కూల్చివేతలు చేపట్టడమేమిటని నిలదీసింది. దీనిపై గతంలో హైడ్రా కమిషనర్‌కు స్పష్టంగా చెప్పినా మళ్లీ అదే కొనసాగిస్తున్నారని, ఇలాగైతే మరోసారి కోర్టుకు పిలిపించాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఖాజాగూడలో చెరువు ఎఫ్‌టీఎల్ ప్రాంతమంటూ నిర్మాణాలను కూల్చివేయడాన్ని సవాలు చేస్తూ మేకల అంజయ్య తదితరులు మంగళవారం అత్యవసరంగా భోజన విరామ సమయంలో విచారించాలంటూ (లంచ్ మోషన్) పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడ గ్రామంలోని సర్వే నం.18/ఇలో 12640 చదరపు గజాల స్థలంలో నిర్మాణాలు ఎఫ్‌టీఎల్‌లో ఉన్నాయంటూ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేతలు చేపట్టారన్నారు. హైడ్రా తరఫు న్యాయవాది కటిక రవీందర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. హైడ్రా అధికారులు అక్కడ విచారించిన తరువాతే చర్యలు చేపట్టారన్నారు. జీహెచ్‌ఎంసీ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. అనుమతుల్లేకుండా పిటిషనర్లు నిర్మాణాలు చేపట్టారన్నారు. వాదనలను విన్న న్యాయమూర్తి.. నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించారు. నోటీసులు ఇచ్చామని న్యాయవాది చెప్పగా.. 24 గంటలే సమయం ఇస్తారా అంటూ న్యాయమూర్తి నిలదీశారు. కనీసం బాధితుల వివరణ తీసుకోకుండా కూల్చివేతలు ఎలా చేపడతారని అన్నారు. ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారా అని ప్రశ్నించారు. తాజాగా నోటీసులు జారీ చేసి పిటిషనర్ల వివరణ తీసుకున్నాక.. చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమతుల్లేకుండా పిటిషనర్లు ప్రహరీ సహా ఏవైనా నిర్మాణాలు చేపట్టినట్లయితే వాటిని జీహెచ్‌ఎంసీ కూల్చివేయవచ్చని పేర్కొంటూ పిటిషన్‌పై విచారణను మూసివేశారు. హైకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో హైడ్రా కమిషనర్ వివరణ ఇచ్చారు

# కూటమి ప్రభుత్వంతో భవిష్యత్‌పై భరోసా

(మొదటి తరువాయి)

పడిన ఇబ్బందులకు విముక్తి కలిగిందని, ఇదే సమయంలో మీడియా కూడా ఇబ్బంది పడిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అందరికీ భవిష్యత్తుపై భరోసా వచ్చిందని పేర్కొన్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో చంద్రబాబు ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. కొందరు అధికారులు జగన్ మాటలు విని పనిచేశారని పేర్కొన్నారు. జగన్.. చివరకు అధికారులను కూడా గత ఐదేళ్లు బురద గుంతలో తోసేశారని విమర్శించారు.' ఎమ్మెల్యేలకు దశలవారీగా కౌన్సిలింగ్ ఇస్తున్నా. తప్పుడు పనులు చేయొద్దని వారిని పదేపదే హెచ్చరిస్తున్నా. సమాజానికి హానికరమైన వారిని మాత్రం వదిలేది లేదు. గతంలో రౌడీయిజం, మతకలహాలను అణచివేసినట్లే ఇప్పుడూ చేస్తాను. కొన్ని అంశాల్లో పార్టీ శ్రేణులు, నా అభిప్రాయాల్లో తేడా ఉంటోంది. కొందరు కార్యకర్తలు తమ అజెండాను నేను అమలు చేయాలని అనుకుంటున్నారు. జగన్ మాదిరిగా మేమూ తప్పులు చేస్తే ఎలా.. ప్రజలన్నీ గమనిస్తూనే ఉంటారు. నాకు నా ప్రజలే హైకమాండ్. తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలి పెట్టేది లేదు. గత విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు శ్రమిస్తున్నాం అన్నారు. కొత్త సంవత్సరం ప్రారంభంతోనే.. ప్రత్యర్థులకు సరికొత్త వార్నింగ్ ఇచ్చారు. ఇక ఆట మొదలైందని.. ఎవరినీ వదిలిపెట్టబోనని స్పష్టమైన ప్రకటన చేశారు. బుధవారం నాడు మీడియాతో మాట్లాడిన సీఎం చంద్రబాబు.. తాను జైలు నుంచి బయటకు వచ్చిన వెంటనే కొంతమందికి మిసరబుల్ ట్రీట్‌మెంట్ ఉంటుందని అన్నానని గుర్తు చేశారు. ఆ మాటకు కట్టుబడి ఉన్నానన్నారు. అయితే, తాను రాజకీయ కక్ష తీర్చుకోబోనని.. తప్పు చేసిన వారిని మాత్రం వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. 1995 సీఎంను త్వరలో మీరే చూస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 'ఇక గేమ్ స్టార్ట్ అయ్యింది. సోషల్ మీడియా వ్యవహారంలో మీరు చూశారు కదా. మిగతా కేసులు కూడా అలానే డీల్ చేస్తాను. కేడర్ ఉద్దేశ్యం ఒకలాగా ఉంది. నా లక్ష్యం వేరుగా ఉంది. ఎందుకంటే.. నేను అందరి అభిప్రాయాలు తీసుకోవలి. అవతలి వాళ్లు చేసినట్లు నేను చేయను. చట్టం, న్యాయం ప్రకారం చేస్తాను. నేను ఎవరినీ వదిలి పెట్టే ప్రసక్తే లేదు.' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 'మా కేడర్, నాయకులు లేదా అధికారులు ఎవరు తప్పు చేసినా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. ఇప్పటికే ఎమ్మెల్యేలను పిలిచి అందరితో మాట్లాడుతున్నాను. అందరినీ కరెక్ట్ చేస్తాను. అలాగే కలిసి ముందుకు వెళ్తాను. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టీడీపీ గెలిచేలా ఉండాలి. 2004 లో నన్ను ఎవరూ ఓడించలేరు. హైదరాబాద్‌ను ఎన్నడూ లేని విధంగా డెవలప్ చేశాను. కానీ, ప్రజలకు ఈ విషయాన్ని కమ్యూనికేట్ చేయలేకపోయాను. ఇప్పుడు ప్రజలకు చెప్పి మనం ముందుకు తీసుకెళ్లాలి.' సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. గతంలో మా పార్టీ నేతలను హతమార్చారు. జగన్ హయాంలో మా పార్టీ వాళ్ళు బాగా ఇబ్బంది పడ్డారు. అందరినీ మేము చాలావరకు సర్దుబాటు చేస్తున్నాము. అందరికీ పదవులు ఇవ్వలేం కదా. ఈ సారి జాగ్రత్తగా ఉన్నాము. అందరు అభిప్రాయాలు తీసుకుంటాను. నేను సభ్యత్వం, పదవులు పంపిణీ మీద అన్ని క్రాస్ చెక్ చేసుకుంటున్నాను.

# న్యూ ఇయర్ వేడుకల్లో భారీగా ఆన్‌లైన్ బిజినెస్

(మొదటి తరువాయి)

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా అత్యంత ప్రజాదరణ పొందిన వస్తువుల వివరాలను నెటిజన్లతో షేర్ చేసుకున్నారు. ఊహించినట్లగానే కొత్త సంవత్సరంలో పార్టీలు బాగా జరిగాయి. దేశవ్యాప్తంగా ప్రజలు స్నాక్స్ ఎక్కువ బుక్ చేసుకున్నారు. రాత్రి 8 గంటల వరకే బ్లింకిట్‌లో 2.3 లక్షల ఆలూ భుజియా ప్యాకెట్లు డెలివరీ అయ్యాయి. స్విగ్గీ ఇన్‌స్టామార్ట్‌లో సైతం గత రాత్రి 7.30 గంటలకే నిమిషానికి 853 చిప్స్ ఆర్డర్‌లు వచ్చాయి. స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ లో అత్యధిక బుకింగ్స్ పాలు, చిప్స్,చాక్లెట్, ద్రాక్ష, పన్నీర్ ఐటమ్స్ ఉన్నాయని వెల్లడించింది. కూల్ డ్రింక్స్, ఐస్ క్యూబ్స్ కూడా భారీగా ఆర్డర్ చేశారు. మంగళవారం రాత్రి 8 గంటల వరకే బ్లింకిట్ ద్వారా డెలివరీ 6,834 ఐస్ క్యూబ్స్ ప్యాకెట్లు, అదే సమయానికి బిగ్ బాస్కెట్‌లో ఐస్ క్యూబ్‌ల ఆర్డర్‌లు 1290 శాతం పెరిగాయి. 7:41 గంటల సమయంలో 119 కిలోలు ఐస్ క్యూబ్స్ డెలివరీ అయ్యాయని స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ ట్వీట్ చేసింది. బిగ్‌బాస్కెట్‌లో నాన్ ఆల్కహాలిక్ డ్రింక్స్ విక్రయాలు 552 శాతం పెరిగాయి. డిస్పోజబుల్ కప్పులు, ప్లేట్‌ల ఆర్డర్స్ సైతం 325 శాతం పెరిగాయి. సోడా, మాక్‌టెయిల్ విక్రయాలు సైతం 200 శాతం పెరిగాయి. న్యూ ఇయర్ సందర్భంగా
అత్యధిక విక్రయాలు జరిగిన మరో ఐటమ్ కండోమ్స్. డిసెంబర్ 31 మధ్యాహ్నం వరకే స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ 4,779 ప్యాక్‌ల కండోమ్స్ డెలివరీ చేసింది. సాయంత్రం తరువాత నిరోధ్‌ల విక్రయాలు మరింత పెరిగాయి. బ్లింకిట్‌లో సైతం కండోమ్ అమ్మకాలు భారీగా పెరిగాయి. 1.2 లక్షల కండోమ్‌ల ప్యాకెట్లు డెలివరీ చేశామని వెల్లడించారు. లో దుస్తులు సైతం కొందరు ఆర్డర్ పెట్టడం విశేషం.నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కస్టమర్ కళ్లకు గంతలు కట్టి, చేతికి సంకెళ్లు కావాలని ఆర్డర్ చేసినట్లు స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ ట్వీట్ చేసింది. వీటితో పాటు గతంలో ఎన్నడూ లేనంతగా కూల్ డ్రింక్స్, చిప్స్ విక్రయాలు పెరిగాయంటే ఎక్కువగా ఇంట్లో కుటుంబసభ్యులతో న్యూ ఇయర్ జరుపుకున్నారని ఈకామర్స్ దిగ్గజాలు చెబుతున్నారు.

# నేటి నుంచి టీజీ టెట్-2024 పరీక్ష

(మొదటి తరువాయి)

ఉన్నాయి. జనవరి 2వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పది రోజుల పాటు 20 సెషన్లలో పరీక్షలను నిర్వహించనున్నారు. ప్రతి రోజు రెండు సెషన్లు అంటే సెషన్ 1 ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు, సెషన్ -2 మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. పేపర్-1 పరీక్షలను జనవరి 8, 9, 10, 18 తేదీల్లో నిర్వహించనున్నారు. పేపర్ -2 పరీక్షలను జనవరి 2, 5, 11, 12, 19, 20వ తేదీల్లో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం సెషన్‌కు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 7.30 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నారు. మధ్యాహ్నం సెషన్‌కు హాజరయ్యే వారిని మ. 12.30 గంటల నుంచి అనుమతించనున్నారు. ఇక పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రం గేట్లను క్లోజ్ చేయనున్నారు. అంటే ఉదయం సెషన్‌లో ఉ. 8.45కు, మధ్యాహ్నం సెషన్‌లో 1.45 గంటలకు గేట్లను మూసివేయనున్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్‌తో పాటు బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్, గుర్తింపు కార్డు(ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్, పాన్ కార్డు, ఓటర్ ఐడీ) తీసుకెళ్లాలి. స్మార్ట్ వాచీలతో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు.

# వైజాగ్ సెంట్రల్ జైల్లో కలకలం

(మొదటి తరువాయి)

భూమిలో 4 అడుగుల లోతులో ఈ ఫోన్లను కవర్‌లో పెట్టి పాతిపెట్టారు. వాటిపై రెండు రాళ్లు కప్పి పైన పూల కుండీని పెట్టారు. అనుమానాస్పదంగా కనిపించడంతో దాన్ని పరిశీలించగా అందులో రెండు సెల్‌ఫోన్లు, ఒక పవర్ బ్యాంక్, రెండు చార్జింగ్ వైర్లు, ఫోన్ బ్యాటరీ కనిపించాయి. సెల్‌ఫోన్లు దొరకడంతో పోలీసులు అప్రమత్తమై వాటిని స్వాధీనం చేసుకున్నారు. అయితే ఆ సెల్‌ఫోన్లలో సిమ్ కార్డులు లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అయితే ఈ విషయం తెలియగానే వైజాగ్ సీపీ శంఖబ్రత బాగ్చీ రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. సిమ్ కార్డులు దొరికన పెన్నా బ్యారక్‌లో రౌడీ షీటర్ హేమంత్ కుమార్ ఉన్నట్లుగా తెలుస్తోంది. విశాఖ సెంట్రల్ జైలు వివాదాలపై మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పందించారు. సెంట్రల్ జైల్లో పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. వ్యవస్థలు ఏ స్థాయిలో నిర్వీర్యమయ్యాయో అర్థమవుతోందని అన్నారు. జైల్లో గంజాయి, సెల్‌ఫోన్ల ఘటనపై సమగ్రంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# మహారాష్ట్రలో మావోలకు ఎదురుదెబ్బ

(మొదటి తరువాయి)

మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉండేదని.. అలాంటి ప్రాంతంలో పోలీసులు అవుట్ పోస్ట్ ఏర్పాటు చేశారన్నారు. అలాగే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గడ్చిరోలి ప్రాంతాన్ని చత్తీస్‌గఢ్‌తో అనుసంధానం చేస్తూ.. రహదారిని అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. అలాగే మొబైల్ టవర్లు సైతం నిర్మిస్తున్నారని గుర్తు చేశారు. ఇక మహారాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు.. ఇటీవల నాగపూర్‌లో ముగిశాయి. ఈ సమావేశాల్లో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడుతూ.. గత ఏడాది 33 మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మరణించారని చెప్పారు. ఇక గడ్చిరోలి జిల్లా ఉత్తర భాగం పూర్తిగా మావోయిస్టు రహిత ప్రాంతంగా మారిందని వివరించారు. అలాగే 55 మంది మావోయిస్టులను అరెస్ట్ చేయగా.. 33 మంది లొంగిపోయారని తెలిపారు. మావోయిస్టులపై తమ ప్రభుత్వం పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఇక వామపక్ష తీవ్రవాదాన్ని అణిచివేసేందుకు మూడేళ్ల కాలపరిమి విధించుకున్నామని ఈ సందర్భంగా సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ గుర్తు చేశారు. మరోవైపు గడ్చిరోలి ప్రాంతానికి చెందిన వందలాది యువత పోలీస్ శాఖలో చేరారన్నారు. వారిలో 33 మంది యువకులు మావోయిస్టులు బాధితులు ఉన్నారని వివరించారు. ఇక మావోయిస్టుల అగ్రనేతలు సైతం లొంగి పోయి జనజీవన స్రవంతిలో కలిశారన్నారు. 2026, మార్చి మాసాంతం నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకొంది. అందుకోసం తనదైన శైలిలో ముందుకు వెళ్తుంది. ఇప్పటికే దేశంలోని చాలా రాష్ట్రాల్లో మావోయిస్టుల ప్రభావం భాగా తగ్గిపోయింది.

# శివరాత్రి జాతర ఘనంగా నిర్వహించాలి....







**-ఏర్పాట్లు ఇప్పటి నుండే మొదలు పెట్టాలి....**
**-అందరికి విద్య, వైద్య, విద్యుత్, సాగు త్రాగు నీరు వసతి ఏర్పాటు...**
**-ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు....**
**-రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి1 (తరంగాలు)**
శివరాత్రి జాతర ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటి నుండే ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మేళ్లచెర్వు శివాలయం లో వచ్చే శివరాత్రి జాతర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నూతన సంవత్సరం లో శివాలయానికి రావటం, దేవుడు ఆశీసులు తీసుకోవడం అదృష్టంగా భావిస్తా అని ప్రజలందరికి ఆయురారోగ్యాలు కల్పించాలని సంతోషంగా జీవించాలని కోరుకుంటూ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.వచ్చే శివరాత్రి జాతర కి 5-6 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా శానిటేషన్, త్రాగు నీటి వసతి, పార్కింగ్ లాంటివి భారీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు నిర్వహించారు.శివాలయం రాజగోపురం కొరకు 55 లక్షలు కేటాయించి పూర్తి చేశామని తెలిపారు. 1994 నుండి మేళ్లచెర్వు ప్రజలు అత్యంత ఆత్మీయ చూపుతూ 7 సార్లు ఎమ్మెల్యేగా, ఎంపి గా, మంత్రి గా చేసే అవకాశం కల్పించారని మీ అందరికి రుణ పడి ఉంటా అని మీరందరూ నా కుటుంబ సభ్యులుగా భావిస్తానని అందుకే మీరు పిలవకపోయిన నూతన సంవత్సరం రోజు ఇక్కడికి వచ్చానని,ఈ ప్రాంత అభివృద్ధి కి నిరంతరం శ్రమిస్తానని తెలిపారు. ఒక్క సంవత్సరంలోనే మేళ్లచెర్వు చింతలపాలెం మండలాలో వందల కోట్లతో అభివృద్ధి చేసానని, ప్రతి ఎకరానికి సాగు నీరు అందించటమే నా జీవిత లక్ష్యం అని, అనేక కొత్త లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం లు నిర్మించానని, పాత వాటికి మరమ్మతులు చేపించి రైతులకి సాగు నీరు అందిస్తునాన్ని తెలిపారు. కొత్త లిఫ్ట్ కొరకు భూసేకరణ కి మానవతకోణం లో రైతులు భూములు ఇవ్వాలని వారికి అత్యధిక ధర ప్రభుత్వం నుండి ఇపిస్తామని అన్నారు.గుండ్లపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పని చేయటం లేదని రైతులు మంత్రికి తెలపగా మరమ్మతులు చేసి అందుబాటులోకి తేవాలని ఇరిగేషన్ అధికారులని మంత్రి ఆదేశించారు.హుజూర్ నగర్ నియోజకవర్గం లో డిగ్రీ కాలేజీ నూతన బిల్డింగ్ కొరకు 4.15 కోట్లు, ఇంటర్ కాలేజీ నూతన బిల్డింగ్ కొరకు 7.5 కోట్లు, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ కి 40 కోట్లు, వంద పడకల హాస్పిటల్ లో అదనపు గదులు, సి టి స్కాన్ ఏర్పాటు చేశామని ప్రజలకి ఎక్కడ ఇబ్బంది లేకుండా విద్య, వైద్యం, విద్యుత్, సాగు త్రాగు నీరు అందిస్తున్నమని అన్నారు.ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ శ్రీనివాసులు, తహసీల్దార్ జ్యోతి,దేవాలయం చైర్మన్ శంబీరెడ్డి, ఈ ఓ కొండా రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్యా మంజి నాయక్ కు ఘన సన్మానం



**సూర్యాపేటజిల్లాబ్యూరో,జనవరి 1(తరంగాలు)**
గత 30 సంవత్సరాల నుంచి మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడుగా నమ్ముకున్న కార్యకర్తలకు అండ దండుగా ఉండి పార్టీని అభివృద్ధి పథంలో తీసుకెళ్తు ఆనేక అభివృద్ధి కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతీ సహకరం తో మండలాన్ని అబివృద్ధి పదం లో దూసుకెళ్లేలా కృషి చేస్తున్న మండల అద్యక్షులు భూక్యా మంజి నాయక్ ని బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంటిపులి శ్రీనివాస్ గారు ఎస్ టి సెల్ సూర్యపేట జిల్లా అద్యక్షులు ధరవత్ నవీన్ నాయక్,టిపిసిసి అధికార ప్రతినిధి బానోతూ భాస్కర్ నాయక్,మైనారిటీ నియోజకవర్గ అద్యక్షులు షేక్ కరీం ,పి ఏ సి ఎస్ చైర్మన్ జవ్వాజి రామచంద్రయ్య ,పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ బనోతు బాబు నాయక్ , మాజీ సర్పంచ్ మాలోతు భీముడు నాయక్ , బనోతూ తులసీ రాం నాయక్ , మాలోతూ శ్రీను నాయక్ , కిసాన్ సెల్ మండల అధ్యక్షులు వల్లపుదాసు దుర్గయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ సామేలు ,ఎస్ సి సెల్ మండల అద్యక్షులు మాతంగి జోజి , తెల్లబాటి శ్రీను ,ఎస్ టి సెల్ మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు బాణోతూ రాముడు నాయక్ , యన్ ఎస్ యు ఐ మఠంపల్లి మండల నాయకులు బానోతు ఈశ్వర్ నాయక్ ,భూక్యా కొండా నాయక్ , యాంకు నాయక్ ,మోతీలాల్ నాయక్ , బోజ్య నాయక్ ,మూడు నాగేష్ నాయక్ , నాగు నాయక్ , శ్రీను నాయక్ , వినోద్ నాయక్.

## నూతన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే రేగా



**పినపాక ఆర్ సి /తరంగాలు**
పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మాజీ తెలంగాణ ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ప్రారంభించారు. నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి రాబోయే పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రవేశపెడుతన్న సంక్షేమ పథకాలను , కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను సూచించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి, సీనియర్ నాయకులు భవాని శంకర్, మాజీ జెడ్పిటిసి సుభద్ర దేవి వాసు బాబు, భద్రయ్య, రవి శేఖర్ వర్మ, దొడ్డ శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, బీసీ సంఘం నాయకులు సత్తిబాబు, డాక్టర్ శ్రీరామ్, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 16 మంది ఉపాధ్యాయులను సర్వీసు నుంచి తొలగింపు

**-ఉత్తర్వులు జారి చేసిన యాదాద్రి భువనగిరి డీఈవో**

**ఆలేరు ఆర్సీ, జనవరి 01(తరంగాలు) :**
యాదాద్రి భువనగిరి జిల్లాలో దీర్ఘకాలికంగా విధులకు హాజరు కాకుండా ఉన్న 16 మంది ఉపాధ్యాయులను సర్వీస్ నుంచి తొలగిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని పలు పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న కొందరు ఉపాధ్యాయులు 2005 నుంచి కూడా సెలవులో ఉండి సంవత్సరాలుగా విధులకు హాజరు కాకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. విధులకు హాజరు కాని ఉపాధ్యాయులకు పలుమార్లు నోటీసులు ఇచ్చి,వేతనాలను నిలిపివేసినా స్పందన లేకపోవడంతో సర్వీస్ నుంచి పూర్తిగా తొలగిస్తూ డీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. ఒకేసారి 16 మంది ఉపాధ్యాయులను సర్వీసు నుండి రిమూవ్ చేయడం చర్చనీయాంశంగా మారింది.

## పంట పొలాల్లో న్యూ ఇయర్ సంబరాలు నిర్వహించిన వ్యవసాయ కూలీలు



**పినపాక ఆర్ సి /తరంగాలు**
పినపాక మండలంలోని గోపాలరావుపేట గ్రామంలో నూతన సంవత్సర సందర్భంగా వ్యవసాయ కూలీలు సంబురాలు నిర్వహించారు. వరి నాట్లు వేస్తూ భోజన విరామ సమయంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సంవత్సరం మరింత ఉత్సాహంతో వ్యవసాయ పనులు కొనసాగి పంటలు మంచిగా పండాలని , రైతుల సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సర వేడుకలు పంట పొలాల్లో జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు.

## బలహీన వర్గాలకు చెందిన ఐఏఎస్,ఐపిఎస్ అధికారులకు ప్రాధాన్యత గల పోస్టుల్లో అవకాశం కల్పించాలి...

**-లింగంగౌడ్**

**మిర్యాలగూడ ఆర్సీ, జనవరి 01(తరంగాలు):**



బలహీన వర్గాలకు చెందిన ఐఏఎస్,ఐపీఎస్ అధికారులకు ప్రాధాన్యత గల పోస్టులు అవకాశం కల్పించాలని అంతేగాకుండా ముఖ్యమంత్రి కార్యాలయంలో ఒక బీసీ ఐఏఎస్ అధికారిని నియమించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీ ఐఏఎస్ లకు సామర్థ్యానికి తగ్గట్టు పోస్టు ఇవ్వకుండా కేవలం కొన్ని వర్గాల వారికే కీలకమైన పోస్టులో నియమించారని అంతేకాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారులను సైతం ప్రాదాన్యత గల పోస్టుల్లో మరియు ముఖ్యమంత్రి పేషీలో నియమించి తెలంగాణ రాష్ట్రానికి చెందిన బీసీ ఐఏఎస్ ఐపీఎస్ లను తగిన ప్రాధాన్యం ఇవ్వలేదన్నారు. పదే పదే సామాజిక న్యాయం అని చెప్పుకొనే కాంగ్రెస్ పార్టీ బీసీలను ఎస్ఐ స్థాయి నుంచి ఐపీఎస్ స్థాయి వరకు వారిని మంచి పోస్టుల్లో అవకాశం కల్పించాలని జాజుల కోరారు.

## ఎమ్మెల్యే కడియంను కల్సిన పలువురుకాంగ్రెస్ నాయకులు

**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 01,(తరంగాలు):**



హన్మకొండలో రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి స్థానిక శాసన సభ్యులు కడియం శ్రీహరి వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని పూల బొకే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు.కడియం శ్రీహరి కల్సిన వారిలో లిస్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుజ్జరి రాజు,పాక్స్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు,మాజీ ఎంపీపీలు రడపాక సుదర్శన్, గాదెపాక అయోధ్య,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మారాపెల్లి ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అన్నెపు అశోక్, మండల యాదగిరి,బొమ్మినేని పెద్దిరెడ్డి,గండి రమేష్,బానోత్ స్వామి నాయక్,కాటం రాజిరెడ్డి వాంకుడోత్ అశోక్ ,బానోత్ దేవా , కూరపాటి విజయ్, దాసరి నాగరాజు, భాస్కర్, అశోక్ , పోరెడ్డిసత్యనారాయణ రెడ్డి,సత్తిరెడ్డి ఉన్నారు

## నరేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే



**కేసముద్రం, జనవరి 1, (తరంగాలు)**
నూతన సంవత్సరం (2025 )పురస్కరించుకుని ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని హైదరాబాదులోని వారి నివాసంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా వారికి ఎమ్మెల్యే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజలు ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో అష్ట ఐశ్వర్యాలతో ఆయురారోగ్యంగా ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.ఎమ్మెల్యే వెంట జిల్లా నాయకులు రమేష్ చందర్ రెడ్డి,కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి తదితరులు ఉన్నారు.

## బచ్చోడు సంత (అంగడి). ప్రారంభించిన. సీనియర్ న్యాయవాది రామసాయం.





**పాలేరు ఆర్సీ.01జనవరి (తరంగాలు)**

పాలేరు నియోజకవర్గంలోని బచ్చోడు గ్రామంలో వారంతపు సంత (అంగడి) బుధవారం .ప్రముఖ సీనియర్ న్యాయవాది రామ సాయం అరవింద్ రెడ్డి లాంఛనంగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. వ్యాపారులు రక రకాల. కూరగాయలు తీసుకొని బచ్చోడు సంతకి రావటం వల్ల ప్రజలు చాలా ఆనందంగా కొనుగోలు ప్రారంభించారు. చుట్టూ సెంటర్ గా ఉన్న బచ్చోడు గ్రామంలో సంత పడటం చుట్టూ గ్రామాల ప్రజలను సౌకర్యంగా ఉందని అరవింద రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, వ్యాపార వర్గాలు, చాలా సంతోషంగా ఉన్నారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె మల్లయ్య, వేములపల్లి మల్లికార్జున్, అంగిరేకుల నర్సయ్య, తిమ్మిడి హనుమంతరావు, జక్కుల యాదగిరి, తాటికొండ అనంత చారి,దారమల ఉపేందర్, గొర్రెపాటి రమేష్, అంగిరేకుల రమణ, వేములపల్లి రామయ్య, బింగి రమేష్, గొర్రెపాటి వీరస్వామి, గుండమాల ఉపేందర్, దారమళ్ళ వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ అంగిరేకుల వెంకన్న, నందిపాటి పుల్లయ్య, గొర్రెపాటి నరసయ్య, తదితరులు.పాల్గోన్నారు....

## బీర్ల ఐలయ్యకి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు



**ఆలేరు ఆర్సీ, జనవరి 01(తరంగాలు):**

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ అధ్యక్షుడు ముదిగొండ శ్రీకాంత్. నూతన ఆంగ్ల సంవత్సరం సందర్బంగా తెలంగాణ రాష్ట్ర ప్రభత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలన్నని ఆయన నివాసంలో కలసి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియ చేయటం జరిగినది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ శ్రీ యాదగిరిగుట్ట లక్షి నర్సింహా స్వామి ఆశీస్సులతో ఆలేరు నియోజక వర్గ ప్రజలు అంత ఆయురారోగ్యాలతో ఉండాలి అని కోరుకున్నారు. నూతన సంవత్సరంలో ఎవరి రంగంలో వారు విజయాలు సాదించాలి అని అకాంక్షించారు. నియోజకవర్గం సర్వతో ముఖభివృద్ధికై రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు మంత్రి వర్గం సహకారంతో అహర్నిశలు కృషిచేస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ పట్టణ కాంగ్రెస్ విభాగం అధ్యక్షులు పోరళ్ళ సతీష్,ఐఎన్టీయుసీ యాదాద్రి జిల్లా వర్కింగ్ అధ్యక్షులు ఆలేటి అనిల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మన్నే సంతోష్, దూడల రాజశేఖర్ గౌడ్ లు పాల్గొన్నారు.

## కుల మతాలకు అతీతంగా పండుగలు

**-నూతన సంవత్సర సందర్భంగా క్రిస్టియన్ సోదరీమణులకు చీరలు పంపిణీ చేసిన స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య**






**జఫర్గడ్ ప్రతినిధి,జనవరి 1, (తరంగాలు):**

కులం ఏదైనా మతం ఏదైనా అన్ని కుల మతాలకు సమాన గౌరవం లభించేలా కాంగ్రెస్ ప్రభుత్వం అందరినీ సమానంగా చూస్తూ కలుపుకుని ముందుకు కదులుతూ పండుగ పూట ప్రతీ ఒక్కరు కొత్త బట్టలు వేసుకోవాలని ఒకరికొకరుఆత్మీయతలు,ఆనందాలు పంచుకోవాలని పేదరికం అన్నది పండుగ పూట ఏ ఒక్క కుటుంబాల్లో కూడా కనబడకుండా ఉండాలన్న గొప్ప సంకల్పంతోనూతన సంవత్సరం సందర్భంగా క్రైస్తవ సోదర,సోదరీమణులకు బట్టలు పంపిణీ చేస్తూపండుగ వేళ ప్రతీ ఒక్క ఇంట ఆనందం వెల్లువిరియాలని పండుగల ప్రాధాన్యత ఖ్యాతిని పెంచుతున్న తెలంగాణ ప్రభుత్వంనూతన సంవత్సరం పురస్కరించుకుని మండల కేంద్రంలో షాలోమొ మినిస్ట్రీస్ చర్చిలో పాస్టర్ క్రిస్టఫర్,నమోమి ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి, చీరలు పంపిణీ చేసిన స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య.

# విట్నెస్ ఆఫ్ ట్రూ లైట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**-ప్రపంచ శాంతి కోసం,దేశ ప్రజలందరి క్షేమం కోసం ప్రార్ధనలు**

**-డబ్ల్యూ టి ఎల్ ఎం వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ పిల్లి కుమారస్వామి**



**కేసముద్రం, జనవరి 1, (తరంగాలు)**

కేసముద్రం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ నగర్లో గల విట్నెస్ ఆఫ్ ట్రూ లైట్ మినిస్ట్రీస్ చర్చ్ లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డబ్ల్యూటీఎల్ఎం వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ పిల్లి కుమారస్వామి మాట్లాడుతూ దేవుని కృపను బట్టి మరియొక నూతన సంవత్సరంలో ప్రవేశించామని ప్రపంచంలోనే ప్రజలందరూ శాంతి సమాధానములతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ,దేశ ప్రజలందరు క్షేమంగా ఉండాలని మనసారా కాంక్షిస్తూ దైవ దీవెన ప్రకటించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆనందోత్సాహాలతో ఘనంగా కొత్త సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. ఈ వేడుకకు విచ్చేసిన ప్రతి ఒక్కరు దేవునికి కీర్తనలను ఆలపించి ప్రార్థనలు చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకులు పిల్లి మత్తయి, జీవమ్మ, సరిత, భరత్ భూషణ్, చేతి సతీష్, దాసరి ఏకాంబ్రం, కర్ర నరసింహారెడ్డి, బనిశెట్టి వెంకటేష్,పూస యాకాంబ్రం, పిల్లి రాము,వేణు, పూస కిరణ్, పవన్, వరిపల్లి దయాకర్, జిన్న సారయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 9న డిమాండ్స్ డే ను జయప్రదం చేయండి.

**కేసముద్రం,జనవరి 1, (తరంగాలు)**



దేశవ్యాప్తంగా రైతాంగ ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జనవరి 9న డిమాండ్స్ డే ను జయప్రదం చేయాలని అఖిలభారత యునైటెడ్ రైతు సంఘం (ఏఐయు కె ఎస్) మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య అన్నారు. రైతు సంఘం ఆలిండియా కమిటీ ఇచ్చిన పిలుపులో కేసముద్రం లోని అంబేద్కర్ విగ్రహం ఎదురుగా నేడు పోస్టర్లు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ రైతు పంట కు గిట్టుబాటు ధర చట్టం చేయడంలో విఫలమైనాడని ఆరోపించారు. ఢిల్లీ రైతాంగ మహత్తర పోరాట తర్వాత ఉపసంహరించుకున్న నల్ల చట్టాలను దొడ్డిదారిలో అమలకు పూనుకోవటం దేశ రైతాంగాన్ని అవమానపరచటమేనని అన్నారు. ఈ పోరాటంలో 125 మంది రైతులు అమరులైనారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా సాగు భూములకు రైతు భరోసా ఇవ్వాలని, సమగ్ర రుణమాఫీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పనులు 200 రోజులు నిర్వహిస్తూ రోజుకు ఆరువందల వేతనం అందించాల ఆయన అన్నారు. 2006 అటవీ హక్కుల చట్టం సమగ్రంగా అమలు చేస్తూ పోడు భూములకు పట్టాలిఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల కట్టయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదని,10 ఎకరాల సాగు రైతులందరికీ ఇవ్వాలని ఆయన అన్నారు. డిమాండ్ డే ను విస్తృతంగా ప్రచారం చేసి9న జిల్లా కేంద్రంలో జరిగే ధర్నా జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జక్కుల యాకయ్య పెరుమాళ్ళ జానకి రాములు జంపాల రాంప్రసాద్, వెంకన్న, సురేందర్, మల్లేశం, రాజు ఎల్లయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ లో ఆధార్ సేవలు



**కేసముద్రం,జనవరి 1, (తరంగాలు)**

కేసముద్రం మండల కేంద్రంలోని స్థానిక సబ్ పోస్ట్ ఆఫీస్ లో ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేసినట్లు నర్సంపేట సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ సుచేంధర్ తెలిపారు. కేసముద్రం మండల ప్రజల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన ఆధార కేంద్రంలో ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే తపాల శాఖ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నో సేవలు అందిస్తుందన్నారు. కేసముద్రం సబ్ పోస్ట్ ఆఫీస్ పని వేళల్లోఈ యొక్క ఆధార్ నమోదు కేంద్రం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ పోస్ట్ మాస్టర్ ప్రభాకర్, బాబు, సాలయ్య, ఆధార్ నమోదు కేంద్ర ఆపరేటర్ భూక్య సుధాకర్, పాల్గొన్నారు.

## నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ని కలిసి

**-నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తరంగాలు రిపోర్టర్ కొమ్ము బాలరాజు**



**నర్సంపేట ఆర్సి,జనవరి 1, తరంగాలు:**

నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తరంగాలు రిపోర్టర్ కొమ్ము. బాలరాజు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కక్కర్ల. శ్రీనివాస్ గౌడ్. మండల ప్రధాన కార్యదర్శి. కొత్త పెల్లి కోటిలింగాచారి. క్లస్టర్ ఇంచార్జి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## కొలనుపాకలో ఆరుట్ల కమలాదేవి24వ వర్ధంతి



**ఆలేరు ఆర్సీ, జనవరి 01(తరంగాలు) :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ప్రథమ శాసన సభ్యురాలు స్వతంత్ర సమరయోధురాలు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు వీరవనిత కామ్రేడ్ డాక్టర్ ఆరుట్ల కమలాదేవి 24వ వర్ధంతి కార్యక్రమం కొలనుపాక గ్రామంలో నిర్వహించారు.

## సిపిఎం పార్టీ నాయకురాలుమృతి .



**పాలేరు ఆర్సీ.01జనవరి (తరంగాలు).**

పాలేరు నియోజకవర్గం లోని తిరుమలాయ పాలెం మండలం హైదర్ సయిపేట గ్రామం సిపిఎం మహిళా శాఖ సభ్యురాలు కామ్రేడ్ కందగట్ల వెంకటమ్మ . మంగళవారం సాయంత్రం మరణించారు. వారికి సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ , వారి మృతికి సంతాపాన్ని తెలియజేస్తూ ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ కందకట్ల వెంకటమ్మ మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు. డివిజన్. కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ భాషిరుద్దీన్ , డివిజన్ కమిటీ సభ్యులు దాసరి మహేందర్ , సిపిఎం గ్రామ సీనియర్ నాయకులు పుసులూరి వీరభద్రం, భూక్యా వెంకన్న, ఆనందరావు, మట్టా కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు నూతన వరవడి ని కొనసాగించాలి





**-టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి**

**-ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు**

**-కేక్ కట్ చేసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** 2025 జనవరి 1 :కొత్త సంవత్సరంలో జర్నలిస్టులు నూతన వరవడిని కొనసాగించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. నూతన సంవత్సరం 2025 ను పురస్కరించుకొని ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు కేక్ కట్ చేసి జర్నలిస్టులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి పాల్గొని మాట్లాడారు.జర్నలిజంలో నూతన వరవడిని సృష్టిస్తూ ప్రజల మన్ననలను పొందాలని అన్నారు.ఈ కొత్త సంవత్సరంలో జర్నలిస్టులు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం వాయిస్ ఆఫ్ వర్డ్స్ స్టాఫ్ రిపోర్టర్ అర్వపల్లి నగేష్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి షేక్ జానీపాషా,శ్రీధర్ శర్మ, నగర అధ్యక్షులు యలమందల జగదీష్,ప్రెస్ క్లబ్ సెక్రెటరీ కొరకొప్పుల రాంబాబు,కోశాధికారి బిక్కి గోపి,ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి,వంగూరి ఈశ్వరి,అంతోటి శ్రీనివాస్, మెట్రో శీలం వెంకటేశ్వరరెడ్డి,పొన్నెబోయిన పానకాలరావు, వుల్లోజి రమేష్,పులి శ్రీను, గోవింద్,ఆశయం రోసిరెడ్డి, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, బి.అప్పారావు, మందుల వెంకటేశ్వర్లు, ఉపేందర్, సికే న్యూస్ ఉపేందర్, యాదగిరి, పి.వెంకటేశ్వర్లు, స్టార్ శ్రీను, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత జన్మదిన వేడుకలు



**కేసముద్రం, జనవరి 1, (తరంగాలు)**
కేసముద్రం మండలంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భారాస జిల్లా మహబూబాబాద్ అధ్యక్షులు,మాజీ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.మండల ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కమటం శ్రీనివాస్ మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి,పేదల పెన్నిధి కవిత అని కొనియాడారు. ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకునే, ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి ,కేసముద్రం టౌన్ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్ ,కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, కొమ్ము రాహుల్ ,బిర్రు వెంకన్న, పందుల సంజీవ ,బానోత్ వెంకన్న ,తార సింగ్ బుర్ర కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సేవ చేయడమే పాల్వంచ సొసైటీ పాలకవర్గం లక్ష్యం

**-రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
పాల్వంచ మండలంలోని రైతులకు సేవ చేయడమే పాల్వంచ సొసైటీ పాలకవర్గం లక్ష్యం అని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్,పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం సొసైటీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ నిత్యం రైతులకు అందుబాటులో వుంటూ, వారికి సకాలంలో ఎమ్మార్పీ ధరలకు ఎరువులు,సబ్సిడీపై విత్తనాలు,రుణాల పంపిణి,ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు వంటి చర్యలు చేపడుతున్నామని,రైతులు సొసైటీ దేవాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు.ఈ కార్యక్రమంలో లిసొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామ మోహన్ రావు, కనగాల నారాయణ, చౌగాని పాపారావు, జరబన సీతారాంబాబు, సామా జనార్ధన్ రెడ్డి, మైనేని వెంకటేశ్వరరావు, భూక్యా కిషన్, సొసైటీ సీఈవో జి.లక్ష్మీనారాయణ,సురేందర్ రెడ్డి, లక్ష్మి, శోభారాణి,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతం చేయాలి

**-కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**నర్సంపేట ఆర్సి, జనవరి,01, తరంగాలు:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు ఆదేశించారు బుధవారం సంగెం మండలం పల్లరుగూడ చెన్నారావుపేట మండలంలోని జీడిగడ్డ తండా కొనాపురం గ్రామాల్లో నర్సంపేట మండలంలోని మహేశ్వరం గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేశారు ఈ సందర్భంగా సర్వే సిబ్బందితో మాట్లాడారు. యాప్ లో ఏమైనా సమస్యలు వస్తున్నాయా అని అడిగారు యాప్ లోని కాలాంశాల ప్రకారం వివరాలను నమోదు చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు ఇప్పటివరకు జిల్లా మొత్తానికి 79 శాతం సర్వే నమోదైందనిసర్వే పూర్తయిన గ్రామాల సిబ్బందిని సర్వే పూర్తికాని గ్రామాలకు పంపి సర్వేను వేగంగా చేపట్టి గురువారం సాయంత్రం నాటికి ఎట్టిపరిస్థితుల్లోనూ వంద శాతం పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా పరిషత్తు సీఈఓ రామిరెడ్డి ఎంపిడిఓ లు తహసీల్దార్లు సర్వే సిబ్బంది తదితరులు ఉన్నారు.

# స్వగ్రామాన్ని సందర్శించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**కేసముద్రం,జనవరి 1, (తరంగాలు)**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన స్వగ్రామం అయిన మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో తాను విద్యనభ్యసించిన పాఠశాల అభివృద్ధికి మరింత తోడ్పాటు అందించాలని ముందుకు సాగుతున్నారు.అందులో భాగంగా వారు గ్రామ పెద్దలతో కలిసి బుధవారం పాఠశాలను సందర్శించి, కావలసిన మౌలిక వసతులపై చర్చించారు.తాను చదువుకున్న ప్రభుత్వ ప్రాథమిక,ఉన్నత పాఠశాలల్లో గతంలో మౌలిక సదుపాయాల కల్పనకు అన్నదమ్ములతో కలిసి తోడ్పాటు అందించారు.భవిష్యత్ తరాల వారికి మరింత సౌకర్యవంతంగా ఉండేవిధంగా ఈ పాఠశాలల రూపురేఖల్ని మార్చాలని,ఇప్పుడున్న చోటనే కొత్త భవనాలను నిర్మించాలని ఎంపీ రవిచంద్ర ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.ఇందుకుగాను ఎంపీ రవిచంద్ర ఎంపీ నిధులతో పాటు పెట్రోలియం సహజ వాయువు శాఖ పార్లమెంటరీ స్థాయి సంఘం సభ్యుడిగా గెయిల్,భారత్ పెట్రోలియం, హిందూస్థాన్ పెట్రోలియం, ఇండియన్ ఆయిల్ తదితర సంస్థల సహకారం తీసుకుని ఈ పాఠశాలలను ఆధునికంగా నిర్మించాలనే కృతనిశ్చయంతో ముందుకు సాగుతున్నారు.వద్దిరాజు రవిచంద్ర వెంట కేసముద్రం సింగిల్ విండో చైర్మన్ మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి,గుజ్జునూరు బాబురావు తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ చేసిన

**-కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు వరంగంటి కుమారస్వామి**



**చెన్నారావుపేట,జనవరి 01, తరంగాలు:**
చెన్నారావుపేట మండలం ముగ్దుంపురం గ్రామానికి చెందిన ఎగ్గడి రాజ్ కుమార్ ఇటీవల మృతి చెందాడు.బుధవారం రాజ్ కుమార్ దశదినకర్మ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వరంగంటి కుమారస్వామి పాల్గొని మృతుని చిత్రపటానికి నివాళులర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,100కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో చీకటి ఓదయ్య గౌడ్,ఇస్లావత్ నరణ్ ,వెలదండి డాక్టర్ మధు,కంచరకుంట్ల రవీందర్ రెడ్డి,అల్లి అశోకు,పల్లకొండ రమేష్ ,కోట రమ,కొల భాస్కర్,అమీర్ ,కొమ్మ కటయ్య ,హన్మకొండ మహేష్ తదితరులు పాల్గొన్నారు,

# డ్రైవర్లు డ్యూటీ సమయంలో సెల్ ఫోన్ మాట్లాడకూడదు

**-డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ.**



**నర్సంపేట ఆర్సి, జనవరి 1, తరంగాలు:**
ఆర్టీసీ నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి నర్సంపేట టౌన్ ఎస్ఐ జి. అరుణ్ ముఖ్య అతిధి గా పాల్గొని డ్రైవర్ కండక్టర్ గ్యారేజ్ సిబ్బందికి పలు సూచనలు చేసారు ముఖ్యంగా డ్రైవర్లు డ్యూటీ చేసే సమయంలో సెలఫోన్ మాట్లాడటం మంచిది కాదని రోడ్డు మీద చాలా వాహనాలు ఉంటాయి వాటిని గమనించుకుంటూ ఎలాంటి ప్రమాదాలు జరగకుంట జాగ్రత్త వహించాలని కోరారు డిఎం మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు నెల రోజుల పాటు జరిపి ఆర్టీసీ సిబ్బందికి ప్రమాదాలు జరగకుండా శిక్షణా ఇస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రభాకర్ ట్రాఫిక్ సూపర్ వైజర్ లు డి ఎస్ నారాయణ ఎస్ డి ఐ వెంకటేశ్వర్లు డిపో సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కడియంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తమ్మడపల్లి జి కాంగ్రెస్ నాయకులు



**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 01,(తరంగాలు):**
స్థానిక శాసన సభ్యులు కడియం శ్రీహరి హన్మకొండలో వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని పూల బొకే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తమ్ముడపల్లి (జి) గ్రామ కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుజ్జరి రాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అన్నెపు అశోక్, స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మారపల్లి ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ చిలువేరు శివయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాపర్తి చంద్రయ్య,యువజన నాయకులు కూరపాటి విజయ్, దాసరి నాగరాజు, బుర్ర వంశీ తదితరులు పాల్గొన్నారు.

## జీసస్ క్రైస్ట్ గాస్పల్ మినిస్ట్రీస్ వారి అద్భుతమైన నూతన సంవత్సర ఆరాధన





**తరంగాలు/ఖమ్మం జిల్లాబ్యూరో ఖమ్మం :**
జిల్లా నేలకొండపల్లి మండలం సదాశివపురం గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా జీసస్ క్రైస్ట్ గాస్పల్ మినిస్ట్రీస్ ఆరాధన కూడిక ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జీసస్ క్రైస్ట్ కాసిల్ మినిస్ట్రీస్ అండ్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ రెవరెండ్:బి.ఆదాం మాట్లాడుతూ దేవుని కృపను బట్టి 2024 ముగించుకుని నూతన సంవత్సరానికి 2025లోకి అడిగి పెట్టిన ప్రతి ఒక్కరిని దేవుడు దీవించాలని,ప్రతి ఒక్కరూ మంచి మనసు కలిగి మంచి హృదయం కలిగి జీవించాలని అన్నారు.జె సి జి ఎం ట్రస్ట్ తరఫున నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కేక్ కట్ చేసి పంచటం జరిగినది. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు జిల్లెపెల్లి మోషే, జిల్లె పెల్లి కృష్ణవేణి, కారుమంచి కమలమ్మ, కారుమంచి ధనలక్ష్మి, కారుమంచి రవి, కారుమంచి రాజారావు, బొజ్జ యేసు, నవదీప్, క్రాంతి, అక్షయ, బొల్లె పోగు ఇందిరా, బొల్లెపోగు అభిషేక్, శిరోమణి,సంఘ పెద్దలు, యవనస్తులు,వృద్ధులు పాల్గొని నూతన సంవత్సరాన్ని ప్రభు సన్నిధిలో విజయవంతంగా జరుపుకున్నారు.

## ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ కి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు



**నర్సింహుల పేట ఆర్సీ, జనవరి 01(తరంగాలు):**
ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దంతాలపల్లి మండల యూత్ అధ్యక్షులు సంపేట సురేష్ నర్సింహుల పేట మండల యూత్ ఉపాధ్యక్షులు ఓరుగంటి శ్రీకాంత్. నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసన సభ్యులు రామచంద్రనాయక్ ని ఆయన నివాసంలో కలసి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియ చేయటం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులతో నియోజక వర్గ ప్రజలు అంత ఆయురారోగ్యాలతో ఉండాలి అని కోరుకున్నారు. నూతన సంవత్సరంలో ఎవరి రంగంలో వారు విజయాలు సాదించాలి అని అకాంక్షించారు. నియోజకవర్గం సర్వతో ముఖభివృద్ధికై రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు మంత్రి వర్గం సహకారంతో అహర్నిశలు కృషిచేస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం గ్రామ పార్టీ అధ్యక్షులు కోడి స్వామి పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేలను వేగవంతం చేయాలి.

-జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి.





**తరంగాలు జనవరి 01 చెన్నారావుపేట**
వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల సర్వేలను వేగవంతం చేయాలని,స్థానిక ఎంపీడీవో శ్రీవాణి కి అధికారులకు సూచించారు, అధికారులతో కలిసి సర్వేలను ఏ విధంగా చేస్తున్నారో అని పరిశీలించారు, ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, తాసిల్దార్ ఫణి కుమార్, ఎంపీడీవో శ్రీవాణి, ఆర్ ఐ రషీద్, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# అండర్ ట్రైయిల్ ఖైదీలలో పరివర్తన రావాలి

-క్షణికావేశంతో చేసిన తప్పులకు కుటుంబాలు బలౌతున్నాయి
-ఖైదీల మానసిక ఉల్లాసానికి కలర్ టి.వి
-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
-అండర్ ట్రయిల్ ఖైదీల మధ్య నూతన సంవత్సర వేడుకలు
-హంగులు,ఆర్భాటాలకు దూరంగా ఉంటూనే వినూత్నంగా నూతన సంవత్సరం ప్రారంభించిన మంత్రి ఉత్తమ్
-అండర్ ట్రయిల్ ఖైదీలతో కలసి సహపంక్తి అల్పహారం

**సూర్యాపేటజిల్లా బ్యూరో, జనవరి1 (తరంగాలు)**
అండర్ ట్రయిల్ ఖైదీలలో మానసిక పరివర్తన ఆవశ్యకత ఎంతైనా ఉందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు క్షణికావేశంతో చేసిన తప్పులతో వారి వారి కుటుంబాలు బలౌతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు నూతన సంవత్సర వేడుకల్ని పురస్కరించుకుని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వినూత్న ప్రక్రియకు తెర లేపారు.ఎటువంటి హంగులు, ఆర్భాటాలు లేకుండా నూతన సంవత్సర వేడుకలు నిర్మావహించేందుకు రూట్ మ్యాప్ రూపొందించి అమలు పరచడంతో పాటు నూతన సంవత్సర వేడుకలు సమజాభివృద్ధికి దోహద పడేలా ఉండాలన్న సందేశాన్ని ఈ సంవత్సరం ప్రారంభరోజున ఆయన పంపారు.నూతన సంవత్సర వేడుకల్ని పురస్కరించుకుని ఈ రోజు ఉదయం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న హుజుర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోని జైల్ ను సందర్శించారు అక్కడ ఆయన అండర్ ట్రయిల్ ఖైదీలతో కలసి సహపంక్తి అల్పాహారం తీసుకున్నారు అనంతరం వారి వారి జీవిత విశేషాలను తెలుసుకుంటూనే వారిలో పరివర్తనకు తీసుకు రావాల్సిన మార్పులపై వారికి ఉద్బోధించారు చిన్న చిన్న తప్పులకు కుటుంబాలకు దూరమై ఒంటరి జీవితం అనుభవిస్తున్న తీరును విశ్లేషించారు అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవడంతో పాటు మీరు అనుభవించిన, అనుభవిస్తున్న దుర్భర పరిస్థితులు సమాజానికి తెలియజేయాలన్నారు తద్వారా మీతో సమాజంలో ఒక మార్పు తీసుకు రావొచ్చని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హితవు పలికారు

**సబ్ జైల్ కు కలర్ టి.వి**
ఇదిలా ఉండగా తమతో కొత్త సంవత్సరం ప్రారంభం రోజున జైలును సందర్శించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఖైదీలు తమ సాధక బాధకాలను చెప్పుకున్నారు మాకు ఆహ్లాదాన్ని అందించడం కోసం కలర్ టి.వి కావాలని వారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని అభ్యర్థించారు ఆడిగిందే తడవుగా తాను వ్యక్తిగతంగా సబ్ జైలుకు టి.వి అందిస్తానని హామీ ఇచ్చారు

**మైనారిటీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కృషి**
మైనారిటీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు మైనారిటీ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.అందులో మైనారిటీలకు చెందిన బాలికల సంక్షేమం కోసం అంకిత భావం తో పనిచేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. నూతన సంవత్సరం ప్రారంభంరోజును పురస్కరించుకుని కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ లతో కలసి కోదాడ పట్టణంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలతో పాటు,జూనియర్ కళాశాలను ఆయన సందర్శించారు ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఉత్తమ్ దంపతులు సహపంక్తి బోజనం చేశారు ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విద్యార్థుల భవిష్యత్ ఆశయాలపై ముఖాముఖీ అడిగి తెలుసుకున్నారు నేటి వ్యవస్థలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సవాళ్ళను ఆయన అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థులు తాము మౌలిక సదుపాయాలు లేక పడుతున్న ఇబ్బందులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఏకరువు పెట్టుకున్నారు పోటీ పరీక్షల కోసం అవసరమైన అదనపు పుస్తకాలను అందించడంతో పాటు సురక్షితమైన త్రాగునీటిని అందించడానికి అవసరమైన ఆర్.ఓ ప్లాంట్ ఏర్పాటు,డిజిటల్ తరగతుల ప్రారంభం వంటి విద్యార్థుల అభ్యర్థనలను సత్వరమే పరిష్కరిస్తామన్నారు కాగా నూతన సంవత్సరం తొలి పొద్దుట తమ చెంతకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,స్థానిక శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ లు రావడంతో విద్యార్థులు ఎంతగానో పరవశించి పోయారు. విద్యార్థులతో మమేకం కవాడమే కాకుండా వారి భవిష్యత్ దిశా-దశలను మార్గదర్శనం చేసిన తీరుతో విద్యార్థిలోకం ఆనందోత్సాహాలతో తెలిపోయింది

**ఇది మరచిపోలేని ఘట్టం:మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**
నూతన సంవత్సరం ప్రారంభంరోజున ఇటు విద్యార్థులతో పాటు అటు అండర్ ట్రయల్ ఖైదీలతో జరుపుకోవడం మరపు రాని ఘట్టంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అభివర్ణించారు. కుటుంబాలకు దూరంగా ఉంటూ వసతిగృహాలలో విద్యబ్యసిస్తున్న విద్యార్థులతో పాటు క్షణికావేశంలో జరిగిన తప్పులతో కుటుంబాలకు దూరంగా ఉంటున్న అండర్ ఖైదీలను ఇలా కలుసుకుంటే వారిలో మానసిక ధైర్యం పెంపిందించాడనికి దోహదపడుతుందన్నారు.

# ప్రతి అక్షరం ప్రజా సమస్యల పరిష్కార కోసమే







-యామ్స్ పెన్ ఎడిటర్ యాంసాని శ్రీనివాస్,అసోసియేట్ ఎడిటర్ కొత్తపల్లి రమేష్

**హన్మకొండ ప్రతినిధి జనవరి 01 (తరంగాలు)**
సమాజంలోని రుగ్మతలను రూపుమాపేందుకు ఎప్పుడూ ముందుంటానని,ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా సమస్యను పరిష్కరించేందుకు యామ్స్ పెన్ తెలుగు ఇంగ్లీష్ దినపత్రిక సేవలందిస్తుందని ఎడిటర్ యాంసాని శ్రీనివాస్ తెలిపారు.గురువారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆవరణంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను అధ్యక్షుడు వేముల నాగరాజు తో కలిసి ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ యాంసాని శ్రీనివాస్ సారధ్యంలో ఏకకాలంలో తెలుగు ఇంగ్లీషులో వెలువడుతున్న దినపత్రిక ప్రజల ముందుకు రావడం సంతోషకర విషయం అన్నారు.పోటీ ప్రపంచంలో శాస్త్ర సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందుతున్న తరుణంలో పత్రికా రంగం ఎంతో విస్తరించిందన్నారు. ఈ సందర్భంగా యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల సమస్యలకు పూర్తిస్థాయిలో పరిష్కారం లభించకపోవడం తద్వారా వివిధ దశల్లో తిరిగి ఉత్పన్నం కావడం శోచనీయం అలాంటి సందర్భంలో పత్రికల ద్వారా ప్రచురితమయ్యే అన్ని రకాల సమస్యలను ప్రభుత్వము ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. యామ్స్ పెన్ దినపత్రిక నిబద్ధత కలిగిన విలేకరులతో ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తారని,ప్రజా సమస్యలను వెలికి తీసి పరిష్కరించే దిశగా పనిచేస్తారని యామ్స్ పెన్ యాజమాన్యం ధీమా వ్యక్తం చేశారు.అనంతరం పలువురు జర్నలిస్టులు యామ్స్ పెన్ యాజమాన్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు,ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య,కోశాధికారి బోళ్ల అమర్ తో పాటు ఉపాధ్యక్షులు గోకారపు శ్యామ్ కుమార్, దుర్గాప్రసాదరావు,బుడిగే శ్రీను గౌడ్,యాంసాని శ్రీనివాస్ జాయింట్ సెక్రటరీలు సంపేట సుధాకర్,పోడిశెట్టి విష్ణువర్ధన్ కార్యవర్గ సభ్యులు ఎండి నయీమ్,కమటం వేణుగోపాల్,జనగాని ఆంజనేయులు, మంచాల రాజు,నన్నపనేని భరత్ కుమార్,దొమ్మాటి శ్రీకాంత్,డెస్క్ జర్నలిస్టులు బండి ఐలయ్య రాజు ధనుంజయ శ్రీనివాస్ మహేందర్ బండి రాజు అణువుల ప్రభాకర్ మహేందర్ తో పాటు యామ్స్ పెన్ అసోసియేట్ ఎడిటర్ కొత్తపల్లి రమేష్,సీనియర్ జర్నలిస్టులు గుండం రవీందర్ రెడ్డి,మెండు రవీందర్ సాయి ప్రదీప్,శ్రీ హరి రాజు,కందికట్ల వెంకట్,వంగ రమేష్ యాదవ్,రాజేష్ గౌడ్,జినుక వంశీనాథ్,సుంకరనేని నరసయ్య, సురాశి రమేష్,తోట తిరుమల్ పటేల్,భుఖ్య సిద్దు నాయక్ లు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే దొంతి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్.

**తరంగాలు జనవరి 01 చెన్నారావుపేట**
నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ మండల నాయకులు మరియు మండల వయో వృద్దుల సంక్షేమ సంఘ నాయకులు.. ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ ప్రజలందరూ మంచి పాడి పంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలని గత సంవత్సరం కంటే మెరుగైన ఫలితాలు సాధించాలని నాయకులను నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి నర్సంపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వయో వృద్దులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య శ్రీనివాస్ రెడ్డి నారాయణ రెడ్డి జయేందర్ రెడ్డి వయో వృద్దుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఈగ సత్యనారాయణ ముత్యం సాంబయ్య చారి ఉపేంద్ర చారి కిష్టయ్య మల్లేశం తాల్లపెల్లి కొమ్మాలు కుమారస్వామి ఆనందం క్రిష్ణమూర్తి హంస వీరస్వామి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు..





# ప్రతి అక్షరం ప్రజా సమస్యల పరిష్కారం కోసమే







**-యామ్స్ పెన్ ఎడిటర్ యాంసాని శ్రీనివాస్,అసోసియేట్ ఎడిటర్ కొత్తపల్లి రమేష్**

**ఖాజీపేట ప్రతినిధి జనవరి 01 (తరంగాలు)** సమాజంలోని రుగ్మతలను రూపుమాపేందుకు ఎప్పుడూ ముందుంటానని,ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా సమస్యను పరిష్కరించేందుకు యామ్స్ పెన్ తెలుగు ఇంగ్లీష్ దినపత్రిక సేవలందిస్తుందని ఎడిటర్ యాంసాని శ్రీనివాస్ తెలిపారు.గురువారం నూతన సంవత్సర క్యాలెండర్ ను కాజిపేట్ మీడియా పాయింట్లు అధ్యక్ష కార్యదర్శులతో కలిసి ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ యాంసాని శ్రీనివాస్ సారథ్యంలో ఏకకాలంలో తెలుగు ఇంగ్లీషులో వెలుపడుతున్న దినపత్రిక ప్రజల ముందుకు రావడం సంతోషకర విషయం అన్నారు.పోటీ ప్రపంచంలో శాస్త్ర సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందుతున్న తరుణంలో పత్రికా రంగం ఎంతో విస్తరించిందన్నారు. ఈ సందర్భంగా యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎడిటర్ యాంసాని శ్రీనివాస్ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం లభించకపోవడం తద్వారా వివిధ దశల్లో తిరిగి ఉత్పన్నం కావడం శోచనీయం అలాంటి సందర్భంలో పత్రికల ద్వారా ప్రచురితమయ్యే అన్ని రకాల సమస్యలను ప్రభుత్వము ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నిబద్ధత కలిగిన విలేకరులతో ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తారని ఈ సందర్భంగా ప్రజా సమస్యలను వెలికి తీసి పరిష్కరించే దిశగా పనిచేస్తారని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం పలువురు జర్నలిస్టులు యామ్స్ పెన్ యాజమాన్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో కాజీపేట మీడియా పాయింట్ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి కట్కూరి రవికుమార్ కోశాధికారి కే కుమారస్వామి సీనియర్ జర్నలిస్టులు ఆడెపు రాజన్ బాబు దండిగం రవీందర్ యాదవ్ తో పాటు యామ్స్ పెన్ అసోసియేట్ ఎడిటర్ కొత్తపల్లి రమేష్, జర్నలిస్టులు టి శ్యాంసుందర్ గౌని సాంబయ్య గౌడ్ పులి రంజిత్ రంజిత్ గౌడ్ డి శివకుమార్ ఎండి షాకీర్ డి సుదర్శన్ ఫోటోగ్రాఫర్ బొమ్మల అశోక్ కుమార్ బోయిని బిక్షపతి యాదవ్ బి గిరి పోగుల కుమారస్వామి బొగేటి సుకుమార్ సాయి ప్రదీప్ శ్రీ హరి రాజు కందికట్ల వెంకట్ భూక్య సిద్దు నాయక్ వంగ రమేష్ యాదవ్ రాజేష్ గౌడ్ బత్తిని మహేష్ గౌడ్ లు పాల్గొన్నారు

## చెన్నారావుపేట నెక్కొండ మండల లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సహకార సంఘం చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి.



**తరంగాలు జనవరి 01** వరంగల్ జిల్లాలోని చెన్నారావుపేట, నెక్కొండ మండలాల ప్రజలకు, నాయకులకు ,అధికారులకు, యువతకు, కర్షకులకు, కార్మికులకు, రైతాంగానికి చెన్నారావుపేట సహకార సంఘం చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరం ప్రతి ఇంట ఆనందం ఇవ్వాలని పశువులు,పాడిపంటలు సిరి సంపదలు కలిగి ఆనందం కలిగి ఉండాలని ప్రతి ఒక్కరి ఆకాంక్షలు,లక్ష్యాలు, విజయాలు సాధించాలని విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవాలని ముఖ్యంగా ప్రతి రైతు సిరి సంపదలు కలిగి ఉండాలని ఆకాంక్షిస్తూ 2005 సంవత్సరంకు స్వాగతిస్తూ చెన్నారావుపేట,నెక్కొండ రెండు మండలాల ప్రజలు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసిన పత్తినాయక్ తండా వాసులు..



**తరంగాలు జనవరి 01చెన్నారావుపేట** నర్సంపేటశాసనసభ్యులుఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పత్తి నాయక్ తండా వాసులు కలిసారు..మేము మీతో చేయు మనవి ఏమనగా .. పత్తి నాయక్ తండాను తిరిగి మా పాత గ్రామపంచాయతీ అమీనాబాద్ లో విలీనం చేయగలరని ఈరోజు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కలిసి విన్నవించుకోవడం జరిగింది ఉమ్మడి గ్రామపంచాయతీ ఉన్నప్పుడు మేము అన్ని రకాల అభివృద్ధి జరిగిందని కొందరు పనిగట్టుకుని కుటుంబ పాలన వారసత్వ రాజకీయాల కోసం స్వార్థంతో ఆలోచిస్తూ అసత్య ఆరోపణ చేస్తూన్నారని అన్నారు. దయచేసి మా గ్రామ పంచాయతీని ఉమ్మడి గ్రామపంచాయతీ అమీనాబాద్ లో కల్పగలరని ఎమ్మెల్యే కోరినాము.. ఎమ్మెల్యే అన్ని విధాలు ఆలోచించి న్యాయం చేస్తానని తెలపడం జరిగింది..ఈ కార్యక్రమంలో దరావత్ రాములు రఘు రవి భీమా నరేష్ రమేష్ స్వామి విజయ్ గణేష్ శంకర్ గోపి సింగ్ తదితరులు పాల్గొన్నారు...

## చెన్నారావుపేట మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సహకార సంఘం వైస్ చైర్మన్ చింతకింది వంశీకృష్ణ



**తరంగాలు జనవరి 01.** వరంగల్ జిల్లాలోని చెన్నారావుపేట, మండల ప్రజలకు, నాయకులకు ,అధికారులకు, యువతకు, కర్షకులకు, కార్మికులకు, రైతాంగానికి చెన్నారావుపేట సహకార సంఘం వైస్ చైర్మన్ చింతకింది వంశీ కృష్ణ . మాట్లాడుతూ 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరం ప్రతి ఇంట రైతుకుఆనందం ఇవ్వాలని సిరి సంపద పశువులు,పాడిపంటలు సిరి సంపదలు కలిగి ఆనందం కలిగి ఉండాలనిప్రతిఒక్కరిఆకాంక్షలు,లక్ష్యాలు, విజయాలు సాధించాలని విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవాలని ముఖ్యంగా ప్రతి రైతు ముఖంలో చిరునవ్వు కలిగి ఉండాలని ఆకాంక్షిస్తూ 2005 సంవత్సరంకు స్వాగతిస్తూ చెన్నారావుపేట, మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన బండి సుధాకర్ గౌడ్



**హైదరాబాద్, 01జనవరి,తరంగాలు:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ కలిశారు. బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి నివాసంలో టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బండి సుధాకర్ గౌడ్ ను అభినందించి పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేయాలని సూచించారు.

## ఘనంగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి వీరాభిమాని జన్మదిన వేడుకలు





**రాయపర్తి,01జనవరి,తరంగాలు:** రాయపర్తి మండలం జెతురం తండా గ్రామం విద్య నగర్ తండాలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి వీరాభిమాని,బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు నేతావత్ శ్రీధర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి,ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ నాయకులు,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు ఆశ్రఫ్ పాషా,సంకినేని ఎల్లస్వామి,మాజీ ఉప సర్పంచ్ జాటోత్ అనిల్, దేదావత్ ఉపేందర్,కోలా సంపత్,ఎండీ యూసఫ్, గట్టు ప్రవీణ్,నేతవత్ రాజేష్, ప్రవీణ్,నర్సింహా, తదితరులు పాల్గొన్నారు

## రామాలయంలో మొక్కను నాటిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



**నర్సంపేట ఆర్సీ,01జనవరి,తరంగాలు:** వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య రాయలయంలో మొక్కను నాటారు.బుధవారం నెక్కొండ మండలంలోని పెద్ద కొర్పోల్ గ్రామ వాస్తవ్యులు కాసుల రాజనారాయణ చారి జన్మదిన సందర్భంగా వారి చేతుల మీదుగా పెద్ద కొర్పోల్ గ్రామంలోని రామాలయ ఆవరణలో వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య వాటర్ ఆపిల్ మొక్క నాటారు.ఈ సందర్భంగా వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ మానవ పశుపక్షజాతులకు చెట్లే జీవనాధారమని,పర్యావరణం పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి చెట్లను పెంచడం వల్ల గాలి నీడ ఫలములు అందిస్తాయన్నారు.కాసుల బ్రదర్ చే మొక్క నాటిన శుభ సందర్భంలో తను చేసే సామాజిక సేవను గుర్తించి తనకు శాలువాతో సత్కరించి అభినందించి శ్రీమద్భగవద్గీత బుక్ గిఫ్టుగా ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు పిల్లాపాపలతో నిండు నూరేళ్లు కలిగి ఉండాలని భగవంతుని వేడుకొని రాజాకు జన్మదిన శు భాకాంక్షలు,ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు





**హన్మకొండ ప్రతినిధి జనవరి 01 (తరంగాలు)** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని దేవాలయానికి అమ్మవారి దర్శనమునకు భక్తులు పోటెత్తారు. ఉదయం నుండి అమ్మవారి దర్శనమునకు భక్తులు బారులుతీరారు. భక్తుల సౌకర్యార్థం ధర్మదర్శనం, అతిశీఘ్రదర్శనం, విశిష్ట దర్శనం ఏర్పాట్లతో పాటు భక్తులకు సరిపడు విధంగా ప్రసాదములు తయారీ,మంచినీటి ఏర్పాట్లు తదితర వసతులు ఈఓ శేషభారతి ఏర్పాటు చేశారు.పోలీసు శాఖ ఏ.సి.పి నందిరాం నాయక్,మట్వాడ సి.ఐ గోపి, ఎస్.ఐ నవీన్ కుమార్ తదితర పోలీసు వారి సమన్వయంతో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు పోలీసు సిబ్బందితో భక్తులకు దర్శనం ఏర్పాటు చేశారు.అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో వరంగల్ పశ్చిమ ఎం.ఎల్.ఏ నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు,మున్సిపల్ కమీషనర్ అశ్వినీ తానాజీ వాకడే దంపతులు తదితరులున్నారు.ఆలయానికి విచ్చేసిన ప్రముఖులకు ఆలయ ఈఓ శేషుభారతి,ప్రధానార్చకులు భద్రకాళి శేషులు మంగళవాద్యాలతో ఘనస్వాగతం పలికారు.పూజానంతరం ప్రముఖులకు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.

# జిల్లాస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్

**వర్దన్నపేట,01జనవరి,తరంగాలు:** తెలంగాణ విద్యా పరిశోధన సంస్థ,తెలంగాణ సోషల్ స్టడీస్ ఫోరం ఆధ్వర్యంలో సంయుక్తంగా జనవరి 4 శనివారం రోజున జిల్లాస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ ను నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా సోషల్ ఫోరం అధ్యక్షులు తాటిపాముల రమేష్,ప్రధాన కార్యదర్శి పోలేపల్లి రవి ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని పదవ తరగతి విద్యార్థులకు ఈ టాలెంట్ టెస్ట్ ను ప్రభుత్వ ఉన్నత పాఠశాల శంభునిపేటలో అన్ని ప్రభుత్వ, గురుకుల, మైనారిటీ విద్యా సంస్థలకు తెలుగు మీడియం,ఇంగ్లీషు మీడియంలలో పరీక్ష నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు.ఈ పరీక్ష ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఉంటుందని తెలిపారు.100 మార్కులకు గాను మల్టీపుల్ ఛాయిస్ విధానంలో పరీక్ష ఉంటుందని తెలిపారు.తెలుగు, ఇంగ్లీషు మీడియంల వారిగా ప్రథమ బహుమతి 1516,ద్వితీయ బహుమతి 1016,తృతీయ బహుమతి 516లు నగదుతో పాటు షీల్డులు,మెరిట్ సర్టిఫికెట్స్ అందజేయబడతాయన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ విద్యాశాఖ అధికారి మామిడాల జ్ఞానేశ్వర్,ఎఎంఓ సృజన్ తేజ, పరీక్షల విభాగ అధిపతి కృష్ణమూర్తి,జిసిడిఓ ఫ్లారెన్స్,ఎసిజి అరుణ,సోషల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రతంగపాణి రెడ్డి,ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొంటారని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు





**పర్వతగిరి,01జనవరి, తరంగాలు:** కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు,కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ లకు మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.పర్వతగిరి మండలంలోని అనిల్ రావు స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నిటి అనిల్ రావు, పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ లను కాంగ్రెస్ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి,2025 నూతన సంవత్సరం పురస్కరించుకొని స్వీట్లు తినిపించి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చౌటపల్లి సొసైటీ చైర్మన్ గొర్రె దేవేందర్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్,పర్వతగిరి మండల సీనియర్ నాయకులు మాసాని యాకూబ్, నరుకుడు రవీందర్,బొట్ల కనకరాజు,బొట్ల వీరస్వామి,జిల్లా కనుకయ్య,సైదులు, వెంకన్న,రవి, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా రోడ్డు భద్రతా మాసోత్సవాలు

**–రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎన్ వాణి**



**నల్గొండ,01జనవరి, తరంగాలు:** కేంద్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు ఈనెల 1వ తారీఖు నుండి 31 వ తారీకు వరకు నిర్వహించబడుతున్నాయని అందులో భాగంగా బుధవారం నల్గొండ రీజినల్ మేనేజర్ కె జానీ రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ డిపోలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎన్ వాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నల్గొండ రీజినల్ మేనేజర్ జానీ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 0.02 శాతం యాక్సిడెంట్ రేట్ తగ్గించడం జరిగిందని,దీనికి కారణం డ్రైవర్ల అందరికీ ఎప్పటికప్పుడు అవగాహన శిక్షణ తరగతులు నిర్వహిస్తూ డిఫెన్స్ డ్రైవింగ్ పట్ల అవగాహన తెలియజేస్తూ ప్రమాదాలు తగ్గించామని చెప్పారు. ఈ సంవత్సరం జీరో యాక్సిడెంట్ ఉండే విధంగా ప్రయత్నం చేయాలని డ్రైవర్ లకు సూచించారు. రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మనస్ఫూర్తిగా చేసే పని పట్ల ఏకాగ్రతతో చేస్తే ప్రమాదాలు నివారించడానికి అవకాశం ఉందన్నారు.ఉద్యోగులందరితో భద్రతా ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వీరస్వామి,ఎంవిఐ లు లావణ్య,కొండయ్య,మల్లికార్జున్ రెడ్డి,ఏఎంవిఐ లు, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి





**–జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



**వరంగల్ జిల్లా ప్రతినిధి, 01జనవరి,తరంగాలు:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు ఆదేశించారు. బుధవారం సంగెం మండలం పల్లరుగూడ గ్రామంలో, చెన్నారావుపేట మండలంలోని చెన్నారావుపేట, జీడిగడ్డ తండా, కొనాపురం గ్రామాల్లో నర్సంపేట మండలంలోని మహేశ్వరం గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేశారు.ఈ సందర్భంగా సర్వే సిబ్బందితో మాట్లాడారు. యాప్ లో ఏమైనా సమస్యలు వస్తున్నాయా ? అని అడిగారు. యాప్ లోని కాలాంశాల ప్రకారం వివరాలను నమోదు చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.ఇప్పటివరకు జిల్లా మొత్తానికి 79 శాతం సర్వే నమోదైందని,సర్వే పూర్తయిన గ్రామాల సిబ్బందిని సర్వే పూర్తికాని గ్రామాలకు పంపి సర్వేను వేగంగా చేపట్టి గురువారం సాయంత్రం నాటికి ఎట్టిపరిస్థితుల్లోనూ వంద శాతం పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా పరిషత్తు సీఈఓ రామిరెడ్డి, ఎంపిడిఓ లు, తహసీల్దార్లు, సర్వే సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వర్ధన్నపేటలో బృందావనం గోశాల ప్రారంభం



**వర్దన్నపేట,01జనవరి,తరంగాలు:** బృందావనం గోశాల సొసైటీ ఆధ్వర్యంలో గోశాలను ప్రారంభించారు.బుధవారం వర్దన్నపేట పట్టణ కేంద్రంలో బృందావనం గోశాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బృందావనం గోశాల అధ్యక్షుడు మల్లెపాక అనిల్ కుమార్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ విభాగం నాయకులు మహమ్మద్ చోటు,నాయకులు నాంపల్లి రవీందర్,బండారి సతీష్,తీగల సునీత గౌడ్, మహమ్మద్ రషీద్,మహమ్మద్ రఫీ,కొండేటి మధుకర్,తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు చర్చిలో దుస్తులు పంపిణి చేసిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ





**ఆత్మకూరు,01జనవరి,తరంగాలు:** ఆత్మకూరు ఇండియా పెంతెకోస్త్ చర్చిలో పాస్టర్ పెరుమాండ్ల సరోజన భాస్కర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి.ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. యేసు ప్రభు చూపిన మార్గమే అందరికీ ఆదర్శమని ప్రేమ శాంతి కరుణామయుడు అందరిని చల్లగా చూస్తున్నారని, సొంత ఊరికి ఎంత సేవ చేసినా తక్కువేనని ఎమ్మెల్యే,మంత్రితో మాట్లాడి ఊరు అభివృద్ధి కోసం పాటుపడతానని రామకృష్ణ అన్నారు.అనంతరం పాస్టర్ పెరుమాండ్ల భాస్కర్ సరోజన ఆధ్వర్యంలో పెరుమాండ్ల రామకృష్ణ శాలిని దంపతులు కుమారుడు పెరుమాండ్ల శ్రేయన్స్ రాయ్ చర్చిలో దుస్తులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు విల్సన్,కొర్నేలు,రాజు, చిన్ని,ఉమా, సంఘస్తులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ వద్దిరాజు స్వగ్రామంలో పాఠశాల సందర్శన



**ఇనుగుర్తి,01జనవరి,తరంగాలు:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో తాను విద్యనభ్యసించిన పాఠశాల అభివృద్ధికి మరింత తోడ్పాటు అందించాలని ముందుకు సాగుతున్నారు.ఇందులో భాగంగా ఆయన గ్రామ పెద్దలతో కలిసి బుధవారం పాఠశాలను సందర్శించి పరిశీలించారు, చర్చించారు.తాను చదువుకున్న ప్రభుత్వ ప్రాథమిక,ఉన్నత పాఠశాలల్లో గతంలో మౌలిక సదుపాయాల కల్పనకు అన్నదమ్ములతో కలిసి తోడ్పాటు అందించారు.భవిష్యత్ తరాల వారికి మరింత సౌకర్యవంతంగా ఉండేవిధంగా ఈ పాఠశాలల రూపురేఖల్ని మార్చాలని,ఇప్పుడున్న చోటనే కొత్త భవనాలను నిర్మించాలని ఎంపీ రవిచంద్ర ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇందుకుగాను ఎంపీ రవిచంద్ర ఎంపీ నిధులతో పాటు పెట్రోలియం సహజ వాయువు శాఖ పార్లమెంటరీ స్థాయి సంఘం సభ్యుడిగా గెయిల్, భారత్ పెట్రోలియం,హిందూస్థాన్ పెట్రోలియం, ఇండియన్ ఆయిల్ తదితర సంస్థల సహకారం తీసుకుని ఈ పాఠశాలలను ఆధునికంగా నిర్మించాలనే కృతనిశ్చయంతో ముందుకు సాగుతున్నారు.

# టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావును కలిసిన కాంగ్రెస్ నాయకులు



**ఐనవోలు,01జనవరి,తరంగాలు:** తెలంగాణ రాష్ట్ర అపెక్స్ కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవిందర్ రావును వర్దన్నపేట మండల కాంగ్రెస్ నాయకులు కలిశారు.బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భానుప్రసాద్ ఆధ్వర్యంలో ఐనవోలు మండల కేంద్రంలోని మార్నేని స్వగృహంలో టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావును కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కమ్మగోని ప్రభాకర్ గౌడ్,పులి శ్రీనివాస్ గౌడ్,నాంపల్లి యాదగిరి,విలాసారపు వెంకట్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నాగరాజు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన









**-పలుగురు కాంగ్రెస్ నాయకులు,అధికారులు**

**హనుమకొండ,01జనవరి, తరంగాలు :** నూతన సంవత్సరం సందర్భంగా పలువురు కాంగ్రెస్ నేతలు, అధికారులు వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం నందు ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు వివిధ శాఖల అధికారులు,మిత్రులు శ్రేయోభిలాషులందు విద్యార్థి, విద్యార్థినీలకు ఉపయోగపడే (బుక్స్, పెన్స్, పెన్సిల్, కంపాక్స్ బాక్స్, ప్యాడ్స్) తీసుకొని వచ్చి వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు కు అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, మాజీ జెడ్పిటిసి కమ్మగోని ప్రభాకర్ గౌడ్, వర్ధన్నపేట మండల యూత్ అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అధికారులు, మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లికాంబ మనోవికాస కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలు









**-హాజరైన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**హనుమకొండ,01జనవరి,తరంగాలు:** మల్లికాంబ మనోవికాస కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.బుధవారం హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మిత్రుడు కట్కూరి స్వామి,టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు సతీమణి నిమ్మాని విజయ ల జన్మదినం సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మల్లికాంబ మనోవికాస కేంద్రం పిల్లలతో కలిసి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మల్లికాంబ మనోవికాస కేంద్రం నిర్వాహకులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## స్వధార్ ఆశ్రమంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**-పిల్లలతో కలిసి కేక్ కోసిన కేయూ పాలక మండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి**





**హనుమకొండ,01జనవరి, తరంగాలు:** అనురాగ్ సొసైటీ చైర్ పర్సన్,కాకతీయ విశ్వ విద్యాలయం పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి హన్మకొండలోని స్వధార్ మహిళల ఆశ్రమం,ఆనంద నిలయం బాలికల ఆశ్రమంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని ఆనందంగా పిల్లలతో కేక్ ను కట్ చేయించారు.పిల్లలు సరదాగా పాటలు పాడి వినిపించారు.ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ పాత సంవత్సరంలో జరిగిన ఇబ్బందులు,బాధలు మరచిపోయి కొత్త సంవత్సరంలో కొత్త ఆలోచనలతో సంతోషంగా సాగించాలని తెలిపారు.ప్రపంచ శాంతిని కోరుకుంటూ అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.ఏదైనా వేడుకైనా,పండుగ అయినా పది మందికి ఆనందాన్ని పంచేది కావాలని అన్నారు.ఈ సందర్భంగా పండ్లు,స్వీట్లు పంపిణీ చేశారు.అనాథ పిల్లలకి ఏ రకమైన సంతోషాన్ని అందించినా అది దైవసేవతో సమానమని అన్నారు. ఈ కార్యక్రమంలో కరుకాల ఆర్వికా రెడ్డి,శైలజ, పావని,పిల్లలు,మహిళలు పాల్గొన్నారు.

## జేఈఈ,నీట్ నిరుపేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన ఎంపీ రవిచంద్ర



**వరంగల్,01జనవరి,తరంగాలు:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన అన్నదమ్ములతో కలిసి జేఈఈ,నీట్ మెయిన్స్ పరీక్షలకు సంసిద్ధులవుతున్న నిరుపేద విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు అందజేశారు.వరంగల్ చుట్టుపక్కల గ్రామాలకు చెందిన బాలబాలికలు ప్రభుత్వ కాలేజీల్లో చదువుతూ ఇంజనీరింగ్, మెడికల్ సీట్లు సాధించాలనే తపనతో జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారు.ఈ నిరుపేద విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను వద్దిరాజు సోదరులు పంపిణీ చేశారు.ఎంపీ రవిచంద్ర తండ్రి నారాయణ 18వ వర్ధంతి వారి స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో బుధవారం జరిగింది.ఈ సందర్భంగా తమ తండ్రి నారాయణ జ్ఞాపకార్థం ఆయన కుమారులు వద్దిరాజు కిషన్,వద్దిరాజు దేవేందర్,వద్దిరాజు రవిచంద్ర,వద్దిరాజు మోహన్, వద్దిరాజు పెద్ద వెంకటేశ్వర్లు,వద్దిరాజు చిన్న వెంకటేశ్వర్లు విద్యార్థులకు పుస్తకాలు అందజేసి బాగా చదివి ఉన్నతంగా ఎదగాలని ఆశీర్వదించారు.ఈ విద్యార్థులకు మార్గనిర్దేశనం చేస్తున్న వనం మహేందర్,చందా మనోహర్ లను వద్దిరాజు సోదరులు అభినందించారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బండి రమేష్



**కూకట్ పల్లి జనవరి 1,తరంగాలు:** కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, బుధవారం మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని నూతన సంవత్సర సందర్భంగా కార్యకర్తలతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు రమేష్ సీఎం రేవంత్ రెడ్డి ఆశీస్సులు తీసుకున్నారు ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయాలపై నేతలు ఇరువురు చర్చించారు పార్టీకి ప్రభుత్వానికి ఈ సంవత్సరం ఆశాజనక పరిస్థితులు ఉన్నట్లు వారు పేర్కొన్నారు.

## బిజినెస్

# కార్ల అమ్మకాల్లో హ్యుందాయ్ రికార్డు..
# దేశీయంగా ఎన్ని యూనిట్లంటే..

## యూపీఐ పేమెంట్స్‌లో డిసెంబర్ రికార్డు..

**రూ.23.25 లక్షల కోట్లకు లావాదేవీలు..!**




యూపీఐ లావాదేవీల్లో 2024- డిసెంబర్ నెల చెల్లింపులు రికార్డు నమోదు చేశాయి. నెలవారీ లావాదేవీలతో పోలిస్తే ఎనిమిది శాతం పెరిగి 16.73 బిలియన్ల లావాదేవీలు జరిగాయి. 2016 ఏప్రిల్‌లో యూపీఐ లావాదేవీలు ప్రారంభమైనప్పటి నుంచి 2024-డిసెంబర్ లావాదేవీలు అత్యధికం. 2024 నవంబర్ లో రూ.21.55 లక్షల కోట్ల విలువైన లావాదేవీలు జరిగితే డిసెంబర్ నెలలో ఎనిమిది శాతం పెరిగి రూ.23.25 లక్షల కోట్లకు చేరాయి.నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ) తెలిపిన వివరాల ప్రకారం 2023తో పోలిస్తే 2024లో లావాదేవీలు 46 శాతం వృద్ధి చెందాయి. 2023లో 118 బిలియన్ల లావాదేవీలు జరిగితే 2024 డిసెంబర్‌లో 172 బిలియన్లకు చేరాయి. 2023లో రూ.183 లక్షల కోట్లకు చేరుకున్న యూపీఐ పేమెంట్స్ 2024లో రూ.247 లక్షల కోట్ల వద్ద స్థిర పడ్డాయి. పర్సన్ టూ మర్చంట్ (వస్తువులు లేదా సర్వీసుల కొనుగోళ్లు) లావాదేవీలు జరగడం వల్లే 2024లో లావాదేవీల సంఖ్య పెరిగింది. అక్టోబర్ నెలలో 16.58 బిలియన్ల లావాదేవీలతోపాటు రూ.23.5 లక్షల కోట్ల చెల్లింపులు జరిగాయి. అంతకు ముందు సెప్టెంబర్ నెలలో 15.04 బిలియన్ల లావాదేవీలు నమోదైతే రూ.20.64 లక్షల కోట్ల చెల్లింపులు జరిగాయి. నవంబర్ నెల లావాదేవీలతో పోలిస్తే డిసెంబర్ నెలలో 510 మిలియన్ల నుంచి 540 మిలియన్ల లావాదేవీలు పెరిగాయి. నవంబర్ లో రోజూ రూ.71,840 కోట్ల యూపీఐ చెల్లింపులు జరిగితే 2024 డిసెంబర్ నెలలో రోజువారీ పేమెంట్స్ రూ.74,990 కోట్లకు చేరుకున్నది. 2023 డిసెంబర్ నెలతో పోలిస్తే 2024 డిసెంబర్‌లో లావాదేవీల్లో 39 శాతం వృద్ధి, లావాదేవీల చెల్లింపు విలువ 28 శాతం వృద్ధి చెందింది.

కార్ల అమ్మకాల్లో 'హ్యుందాయ్ ఇండియా లిమిటెడ్ ' రికార్డు సృష్టించింది. 2024 క్యాలెండర్ ఇయర్‌లో దేశీయంగా మొత్తం 6,05,433 యూనిట్‌లు అమ్ముడుపోయాయి. దేశీయంగా, విదేశాల్లో కలిపి 7,64,119 కార్లు సేల్ అయ్యాయి. కేవలం డిసెంబర్ నెలలోనే మొత్తం 55,078 హ్యుందాయ్ కార్లు అమ్ముడయ్యాయి. అందులో దేశీయంగా అమ్ముడైన యూనిట్‌లు 42,208 కాగా, విదేశాలకు ఎగుమతి అయిన యూనిట్‌లు 12,870 ఉన్నాయి.2024లో హ్యుందాయ్ కార్ల అమ్మకాలు స్థిరంగా కొనసాగాయని కంపెనీ హోల్ టైమ్ డైరెక్టర్ అండ్ చీఫ్ అపరేటింగ్ ఆఫీసర్ తరుణ్ గార్గ్ చెప్పారు. దేశీయంగా కార్ల అమ్మకాల్లో గడిచిన మూడేళ్లలో ఈ ఏడాది అత్యధికంగా కార్లు అమ్ముడుపోయాయని గార్గ్ చెప్పారు. హ్యుందాయ్ కార్లలో అత్యధికంగా క్రెటా




మోడల్ కార్లు అమ్ముడయ్యాయని తెలిపారు. దేశీయంగా 1,86,919 క్రెటా కార్లు అమ్ముడుపోయినట్లు వెల్లడించారు. గత ఏడాదితో పోల్చి చూస్తే ఈ ఏడాది సీఎన్‌జీ కార్ల అమ్మకాలు కూడా భారీగా పెరిగాయని తరుణ్ గార్గ్ చెప్పారు. 2024 క్యాలెండర్ ఇయర్‌లో మొత్తం కార్ల అమ్మకాల్లో సీఎన్‌జీ కార్ల శాతం 10.4 శాతం కాగా.. ఈ ఏడాది అది 13.1 శాతానికి పెరిగిందని తెలిపారు.

## దేశీయ రూట్లలో వై-ఫై సేవలు..
## ఎయిర్ ఇండియా విమానాల్లో ఫస్ట్..!

టాటా సన్స్ ఆధీనంలోని ఎయిర్ ఇండియా కీలక నిర్ణయం తీసుకున్నది. తన దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసుల్లో వై-ఫై ఇంటర్నెట్ కనెక్టివిటీ సర్వీసులు అందిస్తున్నట్లు బుధవారం ప్రకటించింది. తన ఎయిర్ బస్ ఏ350, బోయింగ్ 787-9, సెలెక్ట్ ఎయిర్ బస్ ఏ321 నియో విమానాల్లో వై-ఫై కనెక్టివిటీ అందిస్తున్నట్లు తెలిపింది. దేశీయంగా విమానాల్లో ఇన్-ఫ్లైట్ వై-ఫై ఇంటర్నెట్ కనెక్టివిటీ ఆఫర్ చేస్తున్న తొలి సంస్థగా టాటా సన్స్ ' ఎయిర్ ఇండియా నిలిచింది.గతేడాది జూలైలో అంతర్జాతీయ రూట్లలో నడిచే విమానాల్లో వై-ఫై సర్వీస్ ఆఫర్ చేసింది విస్తారా ఎయిర్ లైన్స్. అయితే, నవంబర్‌లో ఎయిర్ ఇండియాలో విస్తారా ఎయిర్ లైన్స్ విలీనమైంది. విమాన ప్రయాణికులకు మొబైల్ ఫోన్లు,




లాప్‌టాప్‌ల వంటి ఎలక్ట్రానిక్ పరికరాల్లో వై-ఫై ద్వారా ఇంటర్నెట్ సేవలు ఉపయోగించుకునేందుకు వెసులుబాటు కల్పించాలని టెలికం శాఖ గత నవంబర్ నెలలో ప్రకటించింది. 10 వేల అడుగుల ఎత్తున ప్రయాణిస్తున్న విమానంలో ఈ వై-ఫై సేవలు అందుబాటులోకి తేవాలని పేర్కొంది. ఈ నేపథ్యంలో దేశీయ రూట్లలో ప్రయాణించే విమాన సర్వీసుల్లో వై-ఫై కనెక్టివిటీ తెస్తున్నట్లు ఎయిర్ ఇండియా తెలిపింది. న్యూయార్క్, లండన్, పారిస్, సింగపూర్ వంటి అంతర్జాతీయ రూట్లలో నడిచే ఎయిర్ బస్ ఏ350, సెలెక్ట్ ఎయిర్ బస్ ఏ321 నియో, బోయింగ్ బీ787-9 విమనాల్లో ఎయిర్ ఇండియా తెలిపింది. ఇంట్రడ్యూసరీ పీరియడ్‌లో భాగంగా దేశీయ సర్వీసుల్లో వై-ఫై సేవలు కాంప్లిమెంటరీగా అందిస్తారు.

# ఉత్కంఠ పోరులో హైదరాబాద్ విజయం

**-3 వికెట్ల తేడాతో కర్ణాటకపై గెలుపు**
**-ఆఖరి ఓవర్ వరకు ఉత్కంఠగా సాగిన మ్యాచ్**
**-తిలక్ వర్మ, వరుణ్ గౌడ్ అసాధారణ బ్యాటింగ్**
**-విజయ్ హజారే ట్రోఫీలో అహ్మదాబాద్ వేదికగా మ్యాచ్**


ప్రతిష్టాత్మక విజయ్ హజారే ట్రోఫీలో హైదరాబాద్ సంచలన విజయాన్నందుకుంది. గ్రూప్-సీలో భాగంగా కర్ణాటకతో అహ్మదాబాద్ వేదికగా మంగళవారం జరిగిన మ్యాచ్‌లో 3 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఆఖరి ఓవర్ వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో కెప్టెన్ తిలక్ వర్మ(106 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 99), వరుణ్ గౌడ్ (82 బంతుల్లో 7 ఫోర్లు, 5 సిక్స్‌లతో 109) అసాధారణ బ్యాటింగ్‌తో రెండు బంతులు మిగిలి ఉండగానే విజయాన్నందుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన కర్ణాటక నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 320 పరుగులు చేసింది. ఆ జట్టు కెప్టెన్ మయాంక్ అగర్వాల్ (112 బంతుల్లో 15 ఫోర్లు, 2 సిక్స్‌లతో 124) సెంచరీ సాధించగా... ఆర్ సమరణ్(75 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్స్‌లతో 83) హాఫ్ సెంచరీతో రాణించాడు.హైదరాబాద్ బౌలర్లలో చామా మిలింద్ 3 వికెట్లు తీయగా.. మహమ్మద్,



రోహిత్ రాయుడు తలో వికెట్ తీసారు. అనికేత్ రెడ్డి(2/40) రెండు వికెట్లు తీసాడు. అనంతరం లక్ష్య ఛేదనలో హైదరాబాద్ 49.4 ఓవర్లలో 7 వికెట్లకు 322 పరుగులు చేసి నెగ్గింది. చివర్లో తనయ్ త్యాగరాజన్(17 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 25)కీలక ఇన్నింగ్స్ ఆడాడు. కర్ణాటక బౌలర్లలో ప్రవీణ్ దుబే(2/49), నికిన్ జోస్(2/45) రెండేసి వికెట్లు తీయగా.. అభిలాష్ శెట్టి, విద్యాదర్ పాటిల్, శ్రేయస్ గోపాల్ తలో వికెట్ తీసారు. భారీ లక్ష్యఛేధనలో ఓపెనర్లు రోహిత్ రాయుడు(0), తన్మయ్ అగర్వాల్(35) విఫలమైనా.. తిలక్ వర్మ, వరుణ్ గౌడ్ కీలక ఇన్నింగ్స్ ఆడారు. ఈ ఇద్దరూ ఐదో వికెట్‌కు 112 పరుగులు జోడించారు. ఈ కీలక భాగస్వామ్యం హైదరాబాద్‌కు విజయాన్నందించింది.

## స్పోర్ట్స్

## గ్లెన్ మాక్స్‌వెల్ బౌండరీలో అద్భుతమైన క్యాచ్



బిగ్ బాష్ లీగ్‌లో బ్రిస్బేన్ హీట్, మెల్‌బోర్న్ స్టార్స్ మధ్య జరిగిన మ్యాచ్ ప్రేక్షకులని ఊహించని రీతిలో ఉర్రూతలూగించింది. ముఖ్యంగా, గ్లెన్ మాక్స్‌వెల్ తన అద్భుతమైన బౌండరీ క్యాచ్‌తో ఈ మ్యాచ్‌కు కొత్త రక్తసంచారం ఇచ్చాడు. 17వ ఓవర్‌లో విల్ ప్రెస్‌విడ్జ్ దూకుడుగా కొట్టిన షాట్ బౌండరీగా కనిపించగా, మాక్స్‌వెల్ తన కుడివైపుకు పరిగెత్తి, గాలిలోకి దూకి ఒంటిచేత్తో క్యాచ్‌ను నమ్మశక్యంగా పట్టుకున్నాడు. గాలిలో ఉండగానే బంతిని గ్రౌండ్ లోకి విసరడం, మళ్లీ బౌండరీలోకి అడుగుపెట్టి క్యాచ్‌ను పూర్తి చేయడం మాక్స్‌వెల్ అథ్లెటిసిజానికి చక్కని ఉదాహరణగా నిలిచింది. టీవీ అంపైర్ సమీక్ష అనంతరం ఈ ప్రయత్నాన్ని క్లీన్ అవుట్‌గా నిర్ధారించాడు. ఈ క్యాచ్ ఇప్పటికే బిగ్ బాష్ లీగ్ చరిత్రలో గొప్ప క్షణంగా పేరు పొందింది. మ్యాచ్‌లో స్టార్స్ బౌలింగ్ ప్రదర్శనతో ప్రారంభంలో ఆధిక్యం సాధించినప్పటికీ, మాక్స్ బ్రయంట్ 77 పరుగులతో బ్రిస్బేన్ హీట్‌ను పోటీ స్థాయికి తీసుకువెళ్లాడు. అయితే, మాక్స్‌వెల్ అందించిన ఈ అద్భుత క్షణం మ్యాచ్‌లో ప్రత్యేక హైలైట్‌గా నిలిచింది. ఆటగాళ్లకు అతని ఫీల్డింగ్ తో ప్రశంసలు అందిస్తోంది.

# సెంట్రల్ కాంట్రాక్ట్‌లో మార్పులకు బీసీసీఐ కసరత్తు

**-రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలకు పదోన్నతి లభించే అవకాశం**
**-జైస్వాల్, నితీష్ రెడ్డిలకూ ప్రమోషన్ చాన్స్**

2024లో టీమిండియా ప్రదర్శన ఆశాజనకంగా ఏమి లేదు. గతేడాది టీ20 ప్రపంచకప్‌ను గెలవడమే కాకుండా టీమిండియా రాణించలేకపోయింది. ఓ వైపు జట్టులోని స్టార్ ప్లేయర్లు చేతులు ఎత్తివేయగా, మరోవైపు యువ ఆటగాళ్లు చెప్పుకోదగ్గ ప్రదర్శన చేశారు. అందువల్ల 2025లో టీమిండియా వెటరన్లకు బీసీసీఐ పెద్ద ఎదురుదెబ్బ తగిలే అవకాశం ఉందని, సెంట్రల్ కాంట్రాక్ట్‌లో చాలా మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని పలువురు క్రికెట్ నిపుణలు





చెబుతున్నారు. ప్రస్తుతం ఏం గ్రేడ్‌లో ఉన్న ఆటగాళ్లను డిమోట్ చేసే అవకాశం ఉంది. అలాగే జైస్వాల్, నితీష్ రెడ్డి లాంటి యువ ఆటగాళ్లు మంచి ప్రదర్శన కనబరిచే అవకాశం ఉంది. 2024లో టెస్టు, వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ ఫామ్‌లో లేడు. అందువల్ల రోహిత్ పేలవమైన ప్రదర్శన కారణంగా బీసీసీఐ ఏం గ్రేడ్ నుండి ఏ గ్రేడ్‌కి తగ్గించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఏం గ్రేడ్‌లో ఉన్న రోహిత్ ఏటా రూ.7 కోట్లు జీతం పొందుతున్నాడు. కానీ ఏ గ్రేడ్ కు దిగజారితే ఏడాదికి రూ.5 కోట్లే వస్తాయి. విరాట్ కోహ్లి రోహిత్ లాగే అంతగా పదర్శన ఏమి చేయడం లేదు. దీంతో విరాట్‌ను కూడా ఏ గ్రేడ్‌కి తగ్గించే అవకాశం ఉంది. ఈ ఏడాది టెస్టుల్లో 1478 పరుగులతో యశస్వి జైస్వాల్ సత్తాచాటాడు. అందువల్ల బీసీసీఐ కాంట్రాక్ట్‌లో జైస్వాల్‌కు పదోన్నతి లభించే అవకాశం ఉంది. జైస్వాల్ ప్రస్తుతం రూ.3 కోట్ల వార్షిక వేతనంతో బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్‌లో బి గ్రేడ్‌లో




# నేడు గేమ్ ఛేంజర్ ట్రైలర్ రిలీజ్

రామ్ చరణ్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయంరానే వచ్చేసింది. 'గేమ్ ఛేంజర్ ట్రైలర్ ఎప్పుడు వస్తుందా అని వెయిట్ చేస్తున్న మెగా ఫ్యాన్స్‌కు మేకర్స్ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీ ట్రైలర్‌ను న్యూ ఇయర్ కానుకగా జనవరి 02 సాయంత్రం 5.04 గంటలకు విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా న్యూ ఇయర్ విషెస్ తెలుపుతూ కొత్త పోస్టర్‌ను పంచుకుంది. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్, దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. భారీ బడ్జెట్‌తో రాబోతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ కథానాయికగా నటిస్తుండగా.. సునీల్, ఎస్ జే సూర్య కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌తో పాటు పాటలను విడుదల చేయగా.. సూపర్ రెస్పాన్స్‌తో దూసుకుపోతున్నాయి. ఈ నేపథ్యంలోనే ట్రైలర్ కోసం వెయిట్ చేస్తున్నారు అభిమానులు.



# 6న హరిహర వీరమల్లు పాట రిలీజ్

ప్రాంతీయ భాషా చిత్రాలతోనే జాతీయ స్థాయి గుర్తింపు పొందిన అతికొద్ది మంది కథానాయకులలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఒకరు. ఆయన తన సినీ ప్రయాణంలో తొలిసారిగా 'హరి హర వీర మల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' అనే పీరియాడికల్ యాక్షన్ సినిమాలో నటిస్తున్నారు. ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు ఈ చిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. జ్యోతి కృష్ణ ఈ భారీ యాక్షన్ ఎపిక్‌ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న 'హరి హర వీర మల్లు' చిత్ర పాటల కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా అభిమానులు, ప్రేక్షకుల్లో ఉత్సాహం నింపే వార్తను తాజాగా నిర్మాతలు పంచుకున్నారు. 'హరి హర వీర మల్లు' నుంచి 'మాట వినాలి' అంటూ సాగే మొదటి గీతాన్ని జనవరి 6వ తేదీన ఉదయం 9:06 గంటలకు విడుదల చేయనున్నట్లు తెలుపుతూ ప్రత్యేక పోస్టర్ ను వదిలారు. తుఫానుకి ముందు ప్రశాంతతలా, యుద్ధానికి ముందు చిరునవ్వు చిందిస్తూ ప్రశాంతంగా కనిపిస్తున్న యోధుడిలా ఉన్న పవన్ కళ్యాణ్ లుక్ పోస్టర్ లో ఆకట్టుకుంటోంది.





# షూటింగ్ షురూ..

## -ఎస్ఎస్ రాజమౌళి, మహేష్‌బాబు కాంబో భారీ సినిమా

సూపర్‌స్టార్ మహేష్ బాబు హీరోగా ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో పాన్ వరల్డ్ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే! ప్రీ ప్రొడక్షన్ వర్క్ జోరుగా సాగుతోంది అయితే. సినిమా సెట్స్ మీదకు ఎప్పుడు వెళుతుంది? అని ప్రేక్షకులంతా ఆతురతగా ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు వాళ్లందరికీ గుడ్‌న్యూస్ అందింది. జనవరి 2వ తేదీ, గురువారం నాడు పూజా కార్యక్రమాలతో మహేష్ బాబు, ఎస్ఎస్ రాజమౌళి సినిమా లాంఛనంగా ప్రారంభం కానుంది. హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో ఉదయం పది గంటలకు ఓపెనింగ్ జరుగుతుంది. మామూలుగా తన సినిమా ప్రారంభోత్సవానికి మహేష్ బాబు హాజరు కారు. మరి ఈ సినిమాకు వస్తాడా లేదా అన్నది చూడాలి. ఈ కార్యక్రమానికి పరిశ్రమలో ప్రముఖులతోపాటు వంద మందికి పైగా హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిసింది. 'ఆర్ఆర్ఆర్' సినిమా చిత్రీకరణలో కొంత భాగం అల్యూమినియం ఫ్యాక్టరీలోనే షూటింగ్ చేశారు. ఆ సమయంలోను రాజమౌళి ఆఫీస్ అక్కడే ఏర్పాటు చేశారు. బాహుబలి కోసం రామోజీ ఫిలిం సిటీలో చిత్రీకరణ చేసినప్పుడు తన ఆఫీసును అక్కడే ఏర్పాటు చేశారు రాజమౌళి. ఇప్పుడు కూడా అంతే... అల్యూమినియం ఫ్యాక్టరీలో మహేష్ బాబు సినిమా షూటింగ్ కొంత చేసేలా ప్లాన్ చేస్తున్నారు. అందుకని ఆఫీస్ అక్కడ ఏర్పాటు చేశారు. సుమారు ఏడాదిగా అక్కడ ఈ సినిమా పనులు చేస్తున్నారని సన్నిహితుల నుంచి సమాచారం. ఈ సినిమా మొదటి షెడ్యూల్ ఆఫ్రికాలో జరగనుంది. కొన్ని రోజుల క్రితం కెన్యాలోని అంబోసెలి నేషనల్ పార్క్ వెళ్లిన రాజమౌళి, లొకేషన్ రెక్కీ నిర్వహించి వచ్చారు. ఆయనతో పాటు తనయుడు ఎస్ఎస్ కార్తికేయ కూడా ఉన్నారు. ఇప్పుడు ఫస్ట్ షెడ్యూల్ షూటింగ్ ఆఫ్రికాలో ప్లాన్ చేస్తున్నారు. కెన్యాతోపాటు సౌత్ ఆఫ్రికాలోని కొన్ని లొకేషన్లలో కూడా షూటింగ్ చేసే అవకాశం ఉందని తెలిసింది. దుర్గా ఆర్ట్స్ పతాకంపై కె.ఎల్. నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# హృదయాన్ని కదిలించింది

అమరన్' సినిమాపై ప్రశంసలు కురిపించింది అగ్ర కథానాయిక జాన్వీకపూర్. ఈ ఏడాది తాను చూసిన అత్యుత్తమ చిత్రమిదేనని చెప్పింది. శివకార్తీకేయన్, సాయిపల్లవి జంటగా నటించిన 'అమరన్' చిత్రం దీపావళి సందర్భంగా ప్రేక్షకుల ముందుకొచ్చింది. మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవిత కథ ఆధారంగా స్ఫూర్తివంతంగా తెరకెక్కించారు. దేశభక్తి, ప్రేమ, కుటుంబ అనుబంధాల నేపథ్యంలో హృదయాన్ని కదిలించే భావోద్వేగాలతో ఈ సినిమా ప్రేక్షకుల్ని మెప్పించింది. ఇప్పటికే పలువురు సినీ తారలు ఈ సినిమా గొప్పతనాన్ని కొనియాడారు. తాజాగా ఆ వరుసలో జాన్వీకపూర్ చేరింది. ఈ సినిమా చూడటం చాలా ఆలస్యమైందని, ప్రతీ సన్నివేశం హృదయాన్ని కదిలించిందని, భావోద్వేగంతో కళ్లు చెమర్చాయని చెప్పింది. '2024లో నేను చూసిన గొప్ప సినిమా ఇదే. అదొక దృశ్యకావ్యం. ఇలాంటి మంచి సినిమాతో ఈ ఏడాదికి వీడ్కోలు చెప్పడం ఆనందంగా ఉంది' అని జాన్వీకపూర్ సోషల్‌మీడియాలో పేర్కొంది. 'దేవర' చిత్రంతో తెలుగు చిత్రసీమలో అరంగేట్రం చేసిన జాన్వీకపూర్ తొలిప్రయత్నంలోనే భారీ విజయాన్ని దక్కించుకుంది. ప్రస్తుతం ఈ భామ రామ్‌చరణ్‌తో కలిసి గ్రామీణ క్రీడానేపథ్య చిత్రంలో నటిస్తున్నది. 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవలే షూటింగ్ మొదలైంది.



# సింగపూర్‌లో కథ మొదలు..



జ్ఞాపకాలను తట్టిలేపే హృద్యమైన ప్రేమకథగా '96' చిత్రం ప్రేక్షకుల్ని మెప్పించింది. విజయ్ సేతుపతి, త్రిష జంటగా ప్రేమ్ కుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కూడా మంచి విజయాన్ని దక్కించుకుంది. ఏడేళ్ల విరామం తర్వాత ఈ సినిమాకు సీక్వెల్ రానుంది. ఈ విషయాన్ని దర్శకుడు ప్రేమ్‌కుమార్ గతంలోనే వెల్లడించారు. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. తాజాగా ఈ సినిమా కథాంశం గురించి దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. తొలి భాగంలో సింగపూర్‌లో ఉన్న త్రిష చెన్నైకి వచ్చి తన పాఠశాల మిత్రుల్ని కలుస్తుంది. అక్కడ విజయ్ సేతుపతితో గత ప్రేమ జ్ఞాపకాలను నెమరువేసుకుంటుంది. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య నడిచే భావోద్వేగపూరితమైన సంఘర్షణతో తొలిభాగం హార్ట్ టచింగ్‌గా సాగింది. కాగా రెండో భాగం కథ మాత్రం పూర్తిగా సింగపూర్, మలేషియా నేపథ్యంలో ఉంటుందట. సీక్వెల్ కూడా మనసును కదిలించే ఎమోషన్స్‌తో సాగుతుందని దర్శకుడు ప్రేమ్‌కుమార్

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com